



ప్రభాత
PRABHATA SURYA
# సూర్య
తెలుగు దిన పత్రిక
www.suryaa.news

హైదరాబాద్
6-5-2026
వెల: రూ.5/-
పేజీలు: 8
సంపుటి: 09
సంచిక: 237

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




## కాళేశ్వరం అవినీతిపై చర్యలేవీ

### కెసిఆర్‌ను అరెస్ట్ చేసే దమ్ము లేదా

### కేంద్ర మంత్రి బండి సంజయ్ విమర్శలు

కరీంనగర్,మే5: సీఎం రేవంత్ రెడ్డిపై కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్ర విమర్శలు గుప్పించారు. కేసీఆర్ కుటుంబాన్ని అరెస్ట్ చేసే దమ్ము రేవంత్ రెడ్డికి లేదా అని ప్రశ్నించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. కాళేశ్వరం అవినీతిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు. విద్యుత్ కొనుగోళ్ల అవినీతిపై రేవంత్ మళ్లీ వెనకడుగు వేస్తున్నారని విమర్శించారు. 'కేసీఆర్‌తో బేరం కుదరలేదా. ఢిల్లీకి మూటలు సరిగా ముట్టడం లేదా. అన్ని కేసులను సీబీఐకి ఎందుకు అప్పగిస్తారు' అంటూ మండిపడ్డారు.

2లో

### మహారాష్ట్ర ఒప్పుకుంటే గ్రావిటీతో

# ఎల్లంపల్లికి ప్రాణహిత

తుమ్మిడిహెట్టి కోసం.. మళ్లీ సంప్రదింపులు

అపాయింట్‌మెంట్ కోసం మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్‌కు లేఖ

వారంలో మహారాష్ట్రకు వెళ్లనున్న సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్

150 మీ. ఎత్తులో బరాజ్ నిర్మాణానికి సమ్మతి కోసం ప్రయత్నాలు



హైదరాబాద్: మహారాష్ట్ర--తెలంగాణ రాష్ట్రాల సరిహద్దులో ఆదిలాబాద్ జిల్లా కౌటాల మండలం తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత నదిపై 150 మీటర్ల ఎత్తులో బరాజ్ నిర్మాణానికి చర్యలను రాష్ట్ర ప్రభుత్వం వేగిరం చేసింది. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం 148 మీటర్ల ఎత్తులో బరాజ్ నిర్మాణానికి మహారాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్న విషయం తెలిసిందే. 150 మీటర్లకు ఎత్తును పెంచి తుమ్మిడిహెట్టి బరాజ్ నిర్మించుకోవడానికి మహారాష్ట్ర అంగీకారం కోసం ఆ రాష్ట్ర ప్రభుత్వంతో తక్షణమే సంప్రదింపులను ప్రారంభించాలని నిర్ణయించింది.



### ప్రాణహిత-చేవెళ్లకు జాతీయ

# హోదా కల్పించాలి

### పోలవరంకు జాతీయ హోదా ఇచ్చి, తెలంగాణను విస్మరిస్తే ఎలా

- ఒక్క ప్రాజెక్టుకు కూడా జాతీయ హోదా ఇవ్వక పోవడం వివక్షే
- ధాన్యాన్ని కేంద్రం తీసుకోకుండా కొర్రీలు పెట్టడం సరికాదు
- నిధుల విడుదలలో జాప్యం చేయడం రైతుల్ని మోసం చేయడమే
- పంట వ్యర్థాలను కాల్చకుండా బయో గ్యాస్ ప్లాంట్‌లకు సరఫరా
- ప్రధాని మోడీకి భట్టి విక్రమార్క విజ్ఞప్తి

2లో

## తమిళనాట కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు కసరత్తు

### 7న ప్రమాణం చేస్తామని ప్రకటించిన టివికె

### గవర్నర్‌కు లేఖ రాసిని టివికె చీఫ్ విజయ్

**చెన్నై,మే5 ప్రభాత సూర్య :** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఏకైక పెద్ద పార్టీగా నిలిచిన తమిళగ వెట్రి కళగం పార్టీ ప్రభుత్వ ఏర్పాటుకు సన్నాహకాలు చేస్తోంది. పార్టీ అధినేత విజయ్ శాసనసభాపక్ష నేతగా ఎన్నిక కావడంతో ఈనెల 7న కొత్త ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం



2లో



## హైదరాబాద్‌లో బీఏఎస్ఎఫ్ గ్లోబల్ సర్వీస్ హబ్

తెలంగాణ ప్రభుత్వంతో కీలక ఒప్పందం



## విజయ్ పొత్తు ఎవరితో?

మెజారిటీ మార్క్‌కు అడుగుదూరంలో ఆగిన హీరో

ఆసక్తి కనబరుస్తున్న కాంగ్రెస్ !

ప్రభుత్వ ఏర్పాటుకు తమను ఆహ్వానించాలని గవర్నర్‌కు టీవీకే లేఖ

అసెంబ్లీ బలనిరూపణకు 2 వారాల గడువు కోరిన పార్టీ

కొత్త ఎమ్మెల్యేలతో సమావేశమైన విజయ్



2లో

## సీఎంగా రాజీనామా చేయను

ఓట్ల లెక్కింపులో భారీగా అక్రమాలు జరిగాయి

దాదాపు 100 సీట్లలో ప్రజాతీర్పును దోచుకున్నారు

ఎన్నికల సంఘం పక్షపాతంతో వ్యవహరించింది

తృణమూల్ అధినేత్రి మమతా బెనర్జీ ప్రకటన

కోల్‌కతా: సీఎం పదవికి తాను రాజీనామా చేసే ప్రసక్తే లేదని తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ అన్నారు. 'నేను ఓడిపోలేదు. ఇది మమ్మల్ని ఓడించే ప్రయత్నం.

### సుప్రీంకోర్టులో పెరగనున్న

# జడ్జీల సంఖ్య..

సుప్రీంకోర్టులో జడ్జీల సంఖ్యను పెంచేందుకు కేంద్ర కేబినెట్ ఆమోదం

ప్రధాన న్యాయమూర్తి మినహా జడ్జీల సంఖ్య 33 నుంచి 37కు పెంపు

ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కీలక నిర్ణయం


కేసుల భారం తగ్గించి సత్వర న్యాయం అందించడమే లక్ష్యమని వెల్లడి

పార్లమెంటులో సవరణ బిల్లును ప్రవేశపెట్టనున్న ప్రభుత్వం

సుప్రీంకోర్టులో న్యాయమూర్తుల సంఖ్యను పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కేసుల భారాన్ని తగ్గించి, సత్వర న్యాయం అందించే లక్ష్యంతో భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ)



2లో



## ప్రముఖ నిర్మాత ఆర్బీ చౌదరి దుర్మరణం

సినీ ఇండస్ట్రీలో విషాదం నెలకొంది. రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రముఖ నిర్మాత ఆర్‌బీ చౌదరి దుర్మరణం చెందారు. ఆయన దాదాపు 90కి పైగా సినిమాలు నిర్మించారు. సూపర్ గుడ్ ఫిల్మ్స్ అనే బ్యానర్ స్థాపించిన ఆయన పలు భాషల్లో సినిమాలు నిర్మించి అగ్ర నిర్మాతగా గుర్తింపు తెచ్చుకున్నారు. తెలుగులో రాజా, సూర్యవంశం , సుస్వాగతం, నువ్వు వస్తావని, సంక్రాంతి, నవవసంతం లాంటి సూపర్ హిట్ చిత్రాలు నిర్మించారు. అంతేకాకుండా తెలుగులో నిన్నే ప్రేమిస్తా, గోరింటాకు, అన్నవరం, గాడ్ ఫాదర్ లాంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలు నిర్మించారు. తమిళ హీరో విజయ్‌తో

## డేటా సెంటర్లను మేమే నడిపిస్తాం: మంత్రి నారా లోకేష్

ఏపీని గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని మంత్రి లోకేష్

శ్రీసిటీలో క్యారియర్ సంస్థ చిల్లర్ తయారీ ప్లాంట్‌కు బుధవారం శంకుస్థాపన

డేటా సెంటర్లకు ఆతిథ్యం ఇవ్వడమే కాక, వాటిని నడిపించే శక్తిగా ఏపీ మారుతుందని స్పష్టం

గూగుల్, రిలయన్స్ వంటి సంస్థల భారీ పెట్టుబడులతో ఏపీ దూసుకెళ్తోందని వెల్లడి

దిగుమతులు తగ్గించి, ఎగుమతులు పెంచడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్న లోకేష్



2లో

నెక్స్ట్ జనరేషన్ మాన్యుఫ్యాక్చరింగ్, డిజిటల్ మౌలిక సదుపాయాలకు ఆంధ్రప్రదేశ్‌ను గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్ తెలిపారు.

# విజయ్ పొత్తు ఎవరితో?

(మొదటి పేజీ తరువాయి)

చెన్నై: ద్రవిడ రాజకీయాలను మట్టికరిపిస్తూ జనం మద్దతుతో ప్రభంజనంలా దూసుకొచ్చిన యువనేత, టీవీకే చీఫ్ విజయ్ తమిళనాట నూతన ప్రభుత్వ ఏర్పాటుకు అడుగుదూరంలో ఆగిపోయారు. మరో పది మంది ఎమ్మెల్యేల మద్దతుతో ప్రభుత్వ ఏర్పాటుకు ప్రయత్నాలు ముమ్మరంచేశారు. భావసారూప్య పార్టీలతో పొత్తుకు ప్రయత్నిస్తున్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఫోన్‌చేసి ప్రత్యేకంగా విజయ్‌ను అభినందించిన నేపథ్యంలో పొత్తుకు కాంగ్రెస్ ఆసక్తి కనబరుస్తోందనే ఊహాగానాలు ఎక్కువయ్యాయి. వీటిని టీవీకే పార్టీ కొట్టిపారేయలేదు. దీంతో విజయ్ ఏ పార్టీతో పొత్తుకు సిద్ధమవుతున్నారనే ఉత్కంఠ మరింత ఎక్కువైంది. వీలైనంత త్వరగా ప్రభుత్వ ఏర్పాటు కోసం తమను ఆహ్వానించాలని గవర్నర్‌కు టీవీకే పార్టీ అధికారికంగా ఈ--మెయిల్‌లో లేఖ పంపింది. తమకు ఇప్పటికే 108 మంది ఎమ్మెల్యేల మద్దతుందని, రెండు వారాల గడువు ఇస్తే ఆలోపు మరో 12 మంది బయటి ఎమ్మెల్యేల మద్దతుతో శాసనసభలో బలనిరూపణకు సిద్ధమని ఆ లేఖలో పార్టీ పేర్కొంది. లేఖపై గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. టీవీకే పార్టీకి గవర్నర్ రెండు ఆప్షన్లు ఇచ్చే వీలుంది. అసెంబ్లీ బలనిరూపణ చేసుకోవాలని టీవీకే చీఫ్‌కు గవర్నర్ సమన్లు జారీచేయొచ్చు లేదా భాగస్వామ్య పార్టీల తనకుందని నిరూపించుకుంటూ అధికారిక లేఖను సమర్పించాలని కోరవచ్చు. 118 సీట్లకంటే అధిక మెజారిటీ తనకుందని విజయ్ నిరూపించునే పక్షంలో ప్రభుత్వ ఏర్పాటుకు తక్షణం విజయ్‌ను గవర్నర్ ఆహ్వానించే ఆస్కారముంది. "బయటి ఎమ్మెల్యేల మద్దతుతో విజయ్ మైనార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసే అవకాశాలే మెండుగా ఉన్నాయి. మరో 6 నెలల తర్వాత కూడా విజయ్ తన బలాన్ని నిరూపించుకోవాల్సిరావొచ్చు"అని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. విజయ్ రెండు చోట్ల పోటీచేసిన కారణంగా ఒక స్థానంలో రాజీనామాచేయాల్సిందే. దాంతో ఇప్పుడున్న టీవీకే ఎమ్మెల్యేల సంఖ్య 108 నుంచి 107కు తగ్గుతుంది. టీవీకే పార్టీ ప్రభుత్వ ఏర్పాటుకు మార్గంసుగమం అయితే ఈ 107లోనే ఒకరు అసెంబ్లీ స్పీకర్ అవుతారు.

## తమిళనాట కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు కసరత్తు

చేయనున్నట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. చెన్నైలోని జవహర్‌లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో ప్రమాణస్వీకర కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నాయి. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే అనూహ్యంగా 108 స్థానాల్లో విజయం సాధించిన ప్పటికీ ప్రభుత్వం ఏర్పాటు అవసరమైన మ్యాజిక్ ఫిగర్ 118 సీట్లను దక్కించుకోలేకపోయింది. మెజారిటీకి మరో 10 మంది ఎమ్మెల్యేల మద్దతు అవసరం ఉంది. టీవీకే సారథ్యంలోని ప్రభుత్వానికి మద్దతిచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ సుముఖంగా ఉందని వినిపిస్తోంది. వామపక్ష పార్టీలు సైతం టీవీకే నేతలతో సంప్రదింపులు సాగించనున్నట్టు చెబుతున్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్-5, వీసీకే-2, సీపీఐ-2, సీపీఎం-2 సీట్లు గెలుచుకున్నాయి. ఐయూఎంఎల్, డీఎండీకే, పీఎంకే పార్టీలను నుంచి కూడా టీవీకేకు మద్దతు లభించే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. కాగా, ప్రభుత్వం ఏర్పాటుకు తమను ఆహ్వానించాల్సిందిగా గవర్నర్ రాజేంద్ర ఆర్లేకర్‌కు విజయ్ మంగళవారంనాడు లేఖ రాసినట్టు తెలుస్తోంది. మెజారిటీ నిరూపించు కునేందుకు రెండు వారాలు గడువివ్వాలని ఆ లేఖలో కోరినట్టు సమాచారం.

## హైదరాబాద్‌లో బీఏఎస్‌ఎఫ్ గ్లోబల్ సర్వీస్ హబ్

**హైదరాబాద్:** హైదరాబాద్‌లో జర్మనీకి చెందిన అంతర్జాతీయ దిగ్గజం బీఏఎస్‌ఎఫ్ గ్లోబల్ సర్వీస్ హబ్‌ను ఏర్పాటు చేయనుంది. ఈమేరకు తెలంగాణ ప్రభుత్వానికి కీలక ఒప్పందం కుదిరింది. ఈ ప్రాజెక్ట్ ద్వారా సుమారు 3,000 మందికి కొత్త ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. ఐటీ మంత్రి శ్రీధర్ బాబుకు సంస్థ ప్రతినిధులు లెటర్ ఆఫ్ ఇంటెంట్ అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ గ్లోబల్ బిజినెస్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్‌ను స్థాపించనున్నట్లు ప్రకటించారు. ఈ హబ్ ఫైనాన్స్, హ్యూమన్ రిసోర్సెస్ సేవలకు వ్యూహాత్మక కేంద్రంగా పని చేయనుంది. గ్లోబల్ సర్వీస్ డెలివరీ నెట్‌వర్క్‌కు హైదరాబాద్ కీలక కేంద్రంగా మారనుంది. 160 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ అంతర్జాతీయ సంస్థ ప్రపంచవ్యాప్తంగా 200 దేశాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. హైదరాబాద్‌లో భారీ పెట్టుబడి ద్వారా తన సేవలను మరింత విస్తరించనుంది. తెలంగాణలో మరో మెగా గ్లోబల్ కంపెనీ పెట్టుబడి పెట్టేందుకు ముందుకు రావడంపై ప్రభుత్వం సంతోషం వ్యక్తం చేసింది. హైదరాబాద్‌పై అంతర్జాతీయ కంపెనీల నమ్మకం మరింత పెరుగుతోందని ఐటీ మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. మంగళవారం నాడు ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, జర్మన్ కాన్సుల్ జనరల్ మైఖేల్ హాస్పర్ ల సమక్షంలో బిఎఎస్ ఎఫ్ గ్లోబల్ బిజినెస్ సర్వీసెస్ అధ్యక్షుడు టోబియాస్ డ్రాట్ తెలంగాణ లైఫ్‌సైన్సెస్ సీఈఓ సర్వేశ్ సింగ్ కు లెటర్ ఆఫ్ ఇంటెంట్ అందజేసారు. సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఈ ఏడాది 100 జిసిసిల ఏర్పాటును లక్ష్యంగా పెట్టుకున్నట్టు వెల్లడించారు.

## సుప్రీంకోర్టులో పెరగనున్న జడ్జీల సంఖ్య..

మినహా మిగతా జడ్జీల సంఖ్యను 33 నుంచి 37కు పెంచనుంది. ఈ మేరకు "సుప్రీంకోర్టు (న్యాయమూర్తుల సంఖ్య) సవరణ బిల్లు, 2026"కు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన మంగళవారం జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశం ఆమోదం తెలిపింది. న్యాయమూర్తుల సంఖ్య పెంపు ద్వారా సుప్రీంకోర్టు పనితీరు మెరుగుపడుతుందని, పెండింగ్ కేసుల విచారణ వేగవంతమవుతుందని ప్రభుత్వం ఒక ప్రకటనలో పేర్కొంది. దీనివల్ల కక్షిదారులకు సకాలంలో న్యాయం అందుతుందని ఆశాభావం వ్యక్తం చేసింది. పెంచిన జడ్జీల జీతభత్యాలు, సిబ్బంది ఖర్చులు, ఇతర మౌలిక సదుపాయాల వ్యయాన్ని భారత సంఘటిత నిధి నుంచి భరించనున్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 124(1) ప్రకారం పార్లమెంటు చట్టం ద్వారా సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్యను నిర్ణయించే అధికారం ఉంది. ఈ నేపథ్యంలో 1956 నాటి చట్టాన్ని సవరించడం ద్వారా ప్రభుత్వం ఈ మార్పులు చేస్తోంది. గతంలో కూడా పలుమార్లు జడ్జీల సంఖ్యను పెంచారు. చివరిసారిగా 2019లో జడ్జీల సంఖ్యను 30 నుంచి 33కి పెంచారు. త్వరలో జరగనున్న పార్లమెంట్ సమావేశాల్లో ప్రభుత్వం ఈ బిల్లును ప్రవేశపెట్టనుంది.

## కాళేశ్వరం అవినీతిపై చర్యలేవీ

రైతులు ఏడుస్తున్నారని.. వారి విషయంలో ప్రభుత్వానికి మానవత్వం లేదని కేంద్ర మంత్రి విరుచుకుపడ్డారు. ఎంతమంది చనిపోతే రేవంత్ రెడ్డి కళ్లు చల్లబడతాయంటూ వ్యాఖ్యానించారు. కొనుగోళ్లు వెంటనే జరపాలని.. కోత పెడితే ఊరుకోమని హెచ్చరించారు. ప్రధాని మోదీ వస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వానికి పుట్టగతులు ఉండవన్నారు. మోదీని చూసి రేవంత్ రెడ్డి భయపడుతున్నారంటూ బండి సంజయ్ వ్యాఖ్యానించారు.

# సీఎంగా రాజీనామా చేయను

(మొదటి పేజీ తరువాయి)

అధికారికంగా ఎలక్షన్ కమిషన్ ద్వారా వాళ్లు మమ్మల్ని ఓడించారు. కానీ నైతికంగా మేమే గెలిచినం. నేను గల్లీల్లో ఉన్న. ఇక మీద కూడా గల్లీల్లో ఉంటా. బీజేపీ అరాచకాలను ఎంతమాత్రం సహించను' అని పేర్కొన్నారు. రాజ్‌భవన్‌కు వెళ్తారా అని అడిగిన ప్రశ్నకు మమత ఘాటుగా స్పందించారు. తాను పదవి నుంచి తప్పుకోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. రాజ్‌భవన్‌కు వెళ్లడానికి మేము ఓడిపోలేదు కదా.. ఒకవేళ ఓడిపోయి ఉంటే అప్పుడు నా రాజీనామా సమర్పించేదాన్ని. కానీ ఇప్పుడు ఆ ప్రశ్నే తలెత్తదు అని అన్నారు. బలవంతంగా నాతో రాజీనామా చేయించవచ్చని ఎవరైనా అనుకుంటే అది అసాధ్యమని స్పష్టం చేశారు. తదుపరి కార్యాచరణను అందరం కలిసి నిర్ణయిస్తామన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియలో భారీగా అక్రమాలు జరిగాయని మమత ఆరోపించారు. దాదాపు 100 సీట్లలో ప్రజాతీర్పును దోచుకున్నారని, తన పార్టీ నైతిక స్థైర్యాన్ని దెబ్బ తీయడానికి లెక్కింపును ఉద్దేశపూర్వకంగా నెమ్మదిగా చేశారన్నారు. చరిత్రలో ఇదో చీకటి అధ్యాయం అని అన్నారు. ఓటర్ల జాబితాలో అక్రమాల గురించి చెబుతూ 'వారు 90 లక్షల పేర్లను తొలగించారు. మేం కోర్టుకు వెళితే 32 లక్షల పేర్లను పునరుద్ధరించారు. తర్వాత కూడా మరో 7 లక్షల పేర్లను చేర్చారు. ఎలా చేర్చారో ఎవరికీ తెలియదు. నా జీవితంలో ఇలాంటి ఎన్నికలను నేను ఎప్పుడూ చూడలేదు.' అని ఆవేదన వ్యక్తం చేశారు.

**నాపై దాడి చేశారు**

లెక్కింపు కేంద్రంలో తనపై భౌతిక దాడి జరిగిందని మమత ఆరోపించారు. తనను స్వేచ్ఛగా తిరగనివ్వలేదన్నారు. తన కడుపులో, వెనక భాగంలో తన్నారని, తనను లెక్కింపు కేంద్రం నుంచి గెంటివేశారని చెప్పారు. మేం ఎవరికి ఫిర్యాదు చేయాలి? అందరూ అమ్ముడు పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల తర్వాత హింస జరిగిన ప్రాంతాల్లో పరిస్థితిని అంచనా వేయడానికి 10 మందితో కూడిన ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీని వేయనున్నట్లు టీఎంసీ చీఫ్ ప్రకటించారు. సోనియా , రాహుల్, అరవింద్ కేజ్రీవాల్, ఉద్ధవ్, హిమంత్ సోరేన్, తేజస్వి యాదవ్ తదితర నేతలు తనకు ఫోన్ చేసి మద్దతు తెలిపారన్నారు. ఇకపై ఇండియా కూటమిని బలోపేతం చేయడంపై దృష్టి పెడతానని చెప్పారు

బెంగాల్ ప్రభుత్వ పదవీ కాలం మే 6తో ముగియనుంది. అయితే మమత రాజీనామాకు నిరాకరించడంతో తర్వాత ఏం జరుగుతుందనే చర్చ సర్వత్రా మొదలైంది. మమత పదవిలో కొనసాగడానికి అనుమతించే అంశాలేవీ లేవని రాజ్యాంగ నిపుణులు, లోక్‌సభ మాజీ సెక్రటరీ జనరల్ పీడీటీ ఆచార్య పేర్కొన్నారు. ఆమె రాజీనామా చేయకపోయినా సరే, అది పెద్ద విషయమేమీ కాదన్నారు. కొత్త ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేసేవరకు పదవిలో కొనసాగమని సాధారణంగా గవర్నర్ కోరుతుంటారని చెప్పారు.

# ప్రాణహిత-చేవెళ్లకు జాతీయ హోదా కల్పించాలి


**రాజన్నసిరిసిల్ల, ప్రభాత సూర్య :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణ పర్యటనను పురస్కరించుకుని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో డిజైన్ చేసిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును తక్షణమే జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు. సిరిసిల్లా జిల్లా గంబిరావుపేట గ్రామంలోని పంతులుగారి తోటలో బయోస్ట్రాటమ్ టెక్నాలజీస్ ప్రయివేట్ లిమిటేడ్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్ నిర్మాణానికి మంగళవారం డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వర్ రావు, పొన్నం ప్రభాకర్ లతో కలిసి భూమి పూజ చేశారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. రాష్ట్ర విభజన చట్టం ప్రకారం తెలంగాణలోని ఒక ప్రధాన సాగునీటి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పిస్తామని నాటి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చాల్సిన బాధ్యత ప్రస్తుత ప్రభుత్వంపై ఉందని ఆయన గుర్తు చేశారు. 2014లో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లోని పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా గుర్తించినప్పటికీ, తెలంగాణలో ఏ ఒక్క ప్రాజెక్టుకు కూడా ఆ హోదా కల్పించకపోవడం తెలంగాణ రాష్ట్రం పట్ల చూపుతున్న వివక్షతకు నిదర్శనమన్నారు. తెలంగాణలో రైతులు పండించే ప్రతి పంటను కేంద్రం నిర్ణయించిన కనీస మద్దతు ధర ప్రకారమే రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. అయితే, రాష్ట్ర ప్రభుత్వం సేకరించిన ధాన్యాన్ని కేంద్రం తీసుకోకుండా కొర్రీలు పెట్టడం, నిధుల విడుదలలో జాప్యం చేయడం రైతుల్ని మోసం చేయడమేనని ఆయన విమర్శించారు. కేవలం కొన్ని పంటలకే మద్దతు ధర ప్రకటించి మిగిలిన వాటి విషయంలో కేంద్రం తప్పించుకునే ప్రయత్నం చేయవద్దని, రాష్ట్రం సేకరించిన ప్రతి గింజను కేంద్రమే సేకరించి సకాలంలో నిధులు విడుదల చేయాలని కోరారు. గత కాంగ్రెస్ ప్రభుత్వాలు రైతు సంక్షేమం కోసం బహుళార్థక సాధక ప్రాజెక్టులను నిర్మించి, వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి రైతులకు అనేక రకాల ప్రోత్సహకాలు అందించి రైతులకు అండగా నిలబడిందన్నారు. వ్యవసాయ రంగంలో సరికొత్త విప్లవానికి నాంది పలుకుతూ వరి గడ్డిని ముడిసరుకుగా ఉపయోగించి బయో గ్యాస్ ఉత్పత్తి చేసే బృహత్తర ఆలోచనను కాంగ్రెస్ ప్రభుత్వం కార్యరూపంలోకి తెస్తోందన్నారు. సాధారణంగా పంట కోతల అనంతరం రైతులు పొలాల్లోనే గడ్డిని కాల్చివేయడం వల్ల వాతావరణం కలుషితమై ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ పడిపోతున్న తరుణంలో, ప్రభుత్వం ఈ వినూత్న కార్యక్రమాన్ని ప్రోత్సహిస్తోందన్నారు. దీనివల్ల పర్యావరణానికి రక్షణ కలగడమే కాకుండా, రైతులకు వ్యర్థాల ద్వారా అదనపు ఆదాయం లభించే అవకాశం ఉందని వివరించారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా క్లీన్ ఎనర్జీ, గ్రీన్ ఎనర్జీపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్న నేపథ్యంలో, అభివృద్ధి చెందిన దేశాల బాటలో మన రైతాంగం కూడా అడుగులు వేయాలని ప్రభుత్వం ఆకాంక్షిస్తోందన్నారు. సమాజానికి ఆహారాన్ని అందించే రైతు, ఆరోగ్యకరమైన గాలిని కూడా అందించాలనే ఉద్దేశంతో పంట వ్యర్థాలను కాల్చకుండా బయో గ్యాస్ ఎ÷-లాంట్‌లకు సరఫరా చేయాలని కోరారు. మరోవైపు, వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చేందుకు పంట మార్పిడి విధానాన్ని రైతులు పాటించాలని కోరారు. కేవలం వరి మీదనే ఆధారపడకుండా ఉద్యానవన పంటలు, చిరుధాన్యాలు, ఆయిల్ పామ్ వంటి లాభదాయకమైన పంటల వైపు రైతులు దృష్టి సారించిన ప్పుడే ఆర్థిక స్థితిగతులు మెరుగుపడతాయని తెలిపారు. వీటి సాగు వల్ల రైతులకు ఆదాయం పెరగడమే కాకుండా సమాజానికి పోషక విలువలతో కూడిన ఆహారం అందించిన వారవుతారని చెప్పారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, పండించిన ప్రతి గింజకూ కనీస మద్దతు ధర కల్పించేందుకు కృతనిశ్చయంతో ఉందని. మద్దతు ధర ప్రకటించడమే కాకుండా, క్షేత్రస్థాయిలో కొనుగోలు పక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన వ్యవస్థను ఏర్పుట చేసిందన్నారు.

# డేటా సెంటర్లను మేమే నడిపిస్తాం: మంత్రి నారా లోకేష్

(మొదటి పేజీ తరువాయి)

కేవలం డేటా సెంటర్లకు ఆతిథ్యం ఇవ్వడమే కాకుండా, వాటిని నడిపించే కీలక భాగాల తయారీ కేంద్రంగా ఏపీని మార్చడమే తమ లక్ష్యమని ఆయన మంగళవారం స్పష్టం చేశారు. ఇందులో భాగంగా శ్రీసిటీలో క్యారియర్ గ్లోబల్ కార్పొరేషన్ ఏర్పాటు చేయనున్న చిల్లర్ తయారీ యూనిట్‌కు బుధవారం శంకుస్థాపన చేయనున్నట్లు మంత్రి ప్రకటించారు. "డేటా సెంటర్లకు కేవలం ఆతిథ్యం ఇవ్వడంతోనే ఏపీ సరిపెట్టుకోదు. వాటిని నడిపించే ఇంజిన్‌గా మారాలని మేము నిశ్చయించుకున్నాం. శ్రీసిటీలో క్యారియర్ ప్లాంట్ ఏర్పాటు మా ప్రయాణంలో ఒక చారిత్రాత్మక ఘట్టం" అని లోకేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శ్రీసిటీ వంటి ప్రపంచ స్థాయి పారిశ్రామిక ప్రాంతాలు, బలమైన విధానాల మద్దతుతో ఈ లక్ష్యాన్ని సాధిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ ఇప్పటికే డేటా సెంటర్ల ఏర్పాటులో దేశంలోనే కీలక గమ్యస్థానంగా ఎదుగుతోందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఇటీవల విశాఖపట్నంలో 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో గూగుల్ ఏఐ డేటా సెంటర్ హబ్‌కు శంకుస్థాపన జరిగింది. దీనికి తోడు, రిలయన్స్ ఇండస్ట్రీస్ నుంచి రూ. 1.6 లక్షల కోట్ల పెట్టుబడి ప్రతిపాదనలు కూడా ఉన్నాయి. మొత్తంగా సుమారు రూ. 6 లక్షల కోట్ల పెట్టుబడుల పైప్‌లైన్‌తో రాష్ట్రం ముందుకు సాగుతోంది. డేటా సెంటర్ల మౌలిక సదుపాయాల నుంచి వాటికి అవసరమైన కూలింగ్ సిస్టమ్స్, పవర్ మేనేజ్‌మెంట్ సొల్యూషన్స్, ఎలక్ట్రానిక్స్ వంటి భాగాల తయారీ వరకు పూర్తిస్థాయి వ్యవస్థను రాష్ట్రంలో నిర్మించడంపై ప్రభుత్వం దృష్టి సారించింది.

# ప్రముఖ నిర్మాత ఆర్బీ చౌదరి దుర్మరణం



(మొదటి పేజీ తరువాయి)

పలు సూపర్ హిట్ సినిమాలను నిర్మించారు. విజయ్‌తో ఆయనకు ప్రత్యేక అనుబంధం ఉంది. తెలుగులో చివరిసారిగా చిరంజీవితో గాడ్ ఫాదర్ సినిమాని నిర్మించారు.

**అర్‌బీ చౌదరి సినీ ప్రస్థానం..**

ఆయన పూర్తి పేరు రతన్‌లాల్ భగత్‌రామ్ చౌదరి. మొదట మలయాళం సినిమాలతో నిర్మాతగా ప్రవేశం చేశారు. 1989లో తమిళ సినిమాల్లో ప్రవేశించి, "సూపర్" బ్యానర్ కింద సినిమాలు నిర్మించారు. అటు తరువాత "గుడ్ నైట్" బ్రాండ్ నుండి "గుడ్" అనే పదాన్ని తీసుకుని, "సూపర్ గుడ్ ఫిల్మ్స్" అనే పేరుతో స్వతంత్రంగా నిర్మాణ సంస్థను ప్రారంభించారు. ఆయన జన్మించింది తమిళనాడులోని చెన్నై. ఆయనకు నలుగురు కుమారులున్నారు. జీవన్(స్టీల్ కంపెనీ యజమాని), జితన్ రమేష్ (నటుడు, నిర్మాత),సురేష్(నిర్మాత), జీవా(ప్రముఖ నటుడు). సూపర్ గుడ్ ఫిల్మ్స్ దక్షిణ భారతదేశంలో అత్యంత విజయవంతమైన నిర్మాణ సంస్థల్లో ఒకటి. ఆయన కుమారులు, ముఖ్యంగా జీవా మరియు జితన్ రమేష్, సినీ పరిశ్రమలో ఆయన వారసత్వాన్ని కొనసాగిస్తున్నారు. ఆయన నిర్మించిన సినిమాలు కుటుంబ విలువలు, భావోద్వేగాలు, సామాజిక అంశాలను ప్రతిబింబిస్తూ, ప్రేక్షకుల హృదయాల్లో నిలిచిపోయాయి.

# మహారాష్ట్ర ఒప్పుకుంటే గ్రావిటీతో ఎల్లంపల్లికి ప్రాణహిత

సంప్రదింపులను ప్రారంభించాలని నిర్ణయించింది. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్ రెడ్డి వారం రోజుల్లో మహారాష్ట్రకు వెళ్లి ఆ రాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్‌తో సమావేశమై చర్చలు జరపనున్నారు. ఇందుకోసం ఫడ్నవీస్ అపాయింట్‌మెంట్ కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం తాజాగా లేఖ రాసింది. 150 మీటర్ల ఎత్తులో తుమ్మిడిహెట్టి బరాజ్ నిర్మిస్తే లిఫ్టు అవసరం లేకుండానే గ్రావిటీ కాల్వ ద్వారా గోదావరి జలాలను ఎల్లంపల్లి ప్రాజెక్టుకి తరలించవచ్చు. దీంతో ప్రాజెక్టు వ్యయం సైతం భారీగా తగ్గనుంది. ఫడ్నవీస్ మహారాష్ట్రలో విపక్షనేతగా ఉన్నప్పుడు తుమ్మిడిహెట్టి బరాజ్ నిర్మాణాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. బరాజ్ నిర్మాణంతో మహారాష్ట్రలో ముంపునకు గురికానున్న రైతుల ఆందోళనలకు సైతం ఆయన మద్దతు తెలిపారు. ఆ తర్వాత ఫడ్నవీస్ మహారాష్ట్ర సీఎం అయ్యాక ఆయనతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం సంప్రదింపులు జరిపింది. 2016 మార్చి 8న నాటి సీఎం కేసీఆర్, నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు మహారాష్ట్రకు వెళ్లి 148 మీటర్ల ఎత్తులో తుమ్మిడిహెట్టి బరాజ్ నిర్మాణానికి ఫడ్నవీస్ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్నారు. తుమ్మిడిహెట్టి బరాజ్ నిర్మించి 165 టీఎంసీల జలాలను తరలించడానికి 2015 ఫిబ్రవరి 13న కేంద్ర జలసంఘం (సీడబ్ల్యూసీ)తోపాటు పలు అనుమతులు సైతం వచ్చాయి. పర్యావరణ అనుమతుల కోసం తెలంగాణలో 2011 ఏప్రిల్‌లో బహిరంగ విచారణ నిర్వహించగా, మహారాష్ట్రలో చేపట్టలేకపోయారు. తుమ్మిడిహెట్టి వద్ద నీటి లభ్యత లేదన్న కారణంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాణహిత--చేవెళ్ల ప్రాజెక్టును పక్కనపెట్టి దాని స్థానంలో కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టి మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌లను నిర్మించింది. ప్రస్తుతం ఈ మూడు బరాజ్‌లు విఫలమై కొన్నేళ్లుగా నిరుపయోగంగా మారాయి.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి

హమాలి, గోనే సంచుల సమస్యను పరిష్కరించాలి.

కొనుగోలు కేంద్రాలలో కనీస సౌకర్యాలు కల్పించాలి.

:రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి జయరాజు.



**ప్రభాత సూర్య నర్సాపూర్ మే 05:** జిల్లా వ్యాప్తంగా వరి కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని రైతు సంగం సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి జయరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన హత్నూర మండలం లోని బోర పట్ల, రెడ్డి ఖానాపూర్, కాసాల తదితర గ్రామాలలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతు సంఘం ప్రతినిధులతో కలిసి పరిశీలించడం జరిగింది . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఏ కొనుగోలు కేంద్రానికి వెళ్ళిన హమాలీలు , గొనె సంచుల సమస్యలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కోతలు ప్రారంభం అయి 15 రోజులు అవుతున్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వెంటనే వరి ధాన్యం కొనుగోలు కేంద్రా లను ప్రభుత్వం వెంటనే ప్రారంభించి రైతుల సమస్యలను తీర్చాలని అన్నారు.కొనుగోలు కేంద్రాలలో రైతులు ధాన్యం అరబెట్టటానికి టార్పనీళ్ళు కూడా సరిగా లేవన్నారు. కొనుగోలు కేంద్రాల్లో కనీసం తాడిపత్రిలు గొనె సంచులు కూడా అందుబాటులో లేవని వాటిని వెంటనే తెప్పించాలని అన్నారు. రైతులు ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం స్పందించడం లేదని అన్నారు.అనేక సెంటర్లలో లేబర్ పేరుతో కాలయాపన చేయడం సరైనది కాదని అన్నారు. కనీస సౌకర్యాలైన మంచినీళ్లు, టెంట్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. జిల్లా కలెక్టర్ తక్షణమే జోక్యం చేసుకొని సమస్యలను పరిష్కారం చేయాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎస్. రమేష్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ శ్రీనివాస్,రైతు సంఘం నాయకులు రామాంజనేయులు రైతులు లక్ష్మి నారాయణ, రాజు, శ్రీకాంత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# మానసిక వికలాంగుల విషయంలో అలసత్వం చేస్తే సహించేది లేదు...

బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ సీతా దయాకర్ రెడ్డి



**ప్రభాత సూర్య నర్సాపూర్ మే 05 :** బేతని మానసిక వికలాంగుల పిల్లల సంరక్షణలో అలసత్వం వహిస్తే సహించేది లేదని బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్పర్సన్ సీతా దయాకర్ రెడ్డి సభ్యులు నిర్వాహకులను హెచ్చరించారు. మంగళవారం నర్సాపూర్ పర్యటనలో భాగంగా శివంపేట లోని బేతాని మానసిక వికలాంగుల సంరక్షణ కేంద్రాన్ని చైర్పర్సన్ సీతా దయాకర్ రెడ్డి సభ్యులు కంచర్ల వందన గౌడ్, మద్రిపల్లి చందన, అపర్ణ, బి. వచన్ కుమార్ కమిషన్ సభ్యుల తో కలిసి ఆమె పరిశీలించారు. బేతాని మానసిక వికలాంగుల సంరక్షణ కేంద్రం కేవలం మానసిక వికలాంగులకు వసతి, భోజనం సౌకర్యం కల్పిస్తే సరిపోదని వారికి మానసిక శారీరకంగా బుద్ధి మాంద్యం పరిజ్ఞానం పెంపొందించేందుకు కావలసిన చికిత్సలు అందించాలని బేతాని సౌరక్షణ కేంద్రం పనితీరును తరచూ సంక్షేమ శాఖ అధికారులు పరిశీలించాలని ఆదేశించారు. భవిష్యత్తులో సంరక్షణ కేంద్రం పనితీరు మెరుగుపరుచుకోవాలని ఈ సందర్భంగా వెల్లడించారు. అనంతరం మానసిక శారీరక, బుద్ధిమాంద్య వికలాంగుల పిల్లలకు అరటి పండ్లు పంపిణీ చేశారు. అనంతరం టిక్యా తాండ అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి అంగన్వాడి పిల్లల విద్యా సామర్థ్యాలను పరిశీలించి జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాల పనితీరు ఆదర్శంగా తీర్చిదిద్దాలని ఆమె పేర్కొన్నారు. ఉసిరిక పల్లి ఏరియాలో ఇటుక బట్టిని పరిశీలించి బాల కార్మికులు ఎవరైనా బట్టీలలో పనిచేస్తున్నార అని నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.



# రోడ్లపై ధాన్యాన్ని ఆరబోస్తే చట్టరీత్య చర్యలు తప్పవు

నర్సాపూర్ ఎస్సే రంజిత్ రెడ్డి

**ప్రభాత సూర్య నర్సాపూర్ మే 05:** మెదక్ జిల్లా నర్సాపూర్ పోలీసుస్టేషన్ పరిధిలోని రహదారులపై ధాన్యాన్ని అరబెడుతే చట్టరీత్య చర్యలు తీసుకుంటామని నర్సాపూర్ ఎస్సే రంజిత్ రెడ్డి అన్నారు.ప్రజల రవాణా దృష్ట్యా ప్రభుత్వం ప్రధాన రహదారులు,గ్రామ రహదారులుఅంతార్గత రహదారులపై ధాన్యాన్ని అరబెట్టడం,శుభ్రపరచడం లాంటి పనులు వ్యవసాయభూముల్లోనే లేదా గ్రామపంచాయతీ నిర్ణయించిన ప్రదేశాలలో మాత్రమే చేయవలసిందిగా ఆయన రైతులకు విజ్ఞప్తి చేశారు.నిబ్బంధనలు ఉల్లంఘించిన పక్షంలో సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రోడ్లపై ధాన్యం మార్పిడి చేయడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగే వవకాశాలు ఉన్నాయన్నారు.ట్రాపిక్ కు ఆటంకం కలిగి ప్రమాదాలు జరిగే వవకాశాలు ఉన్నాయన్నారు.ధాన్యాన్ని రోడ్డుపై అరబెట్టడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాపాయం జరిగే వవకాశాలు ఉన్నందున రైతులందరూ సహకరించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా చూడాలని నర్సాపూర్ ఎస్సే రంజిత్ రెడ్డి కోరారు.

# నిరుపేద కళ్ళల్లో ఆనందమే మా లక్ష్యం గాంధీజీ ఫౌండేషన్






**ప్రభాత సూర్య చండూర్:** ప్రతినెల 30 మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల విలువ చేసే నిత్యావసర సరుకుల పంపిణీ చేయాలనే లక్ష్యంతో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాస్ దంపతులు 2024వ సంవత్సరం జనవరి నెల ఒకటో తేదీన ప్రారంభించిన గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో "నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ" కార్యక్రమం మంగళవారం నాడు స్థానిక గాంధీజీ విద్యాసంస్థల యందు 29వ నెల నిత్యావసర సరుకులను పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, అరుణ దంపతులు మాట్లాడుతూ మా జీవితం ఉన్నంతవరకు గాంధీజీ ఫౌండేషన్ ద్వారా నిరుపేదలకు ఉచిత నిత్యావసర సరుకుల పంపిణీ తో పాటు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ, సమాజంలో ఆదర్శవంతంగా జీవిస్తామని, ఏ ఆసరా లేని నిరుపేదలను ఆదుకోవడమే గాక వారి ముఖంలో చిరునవ్వు చూడడమే గాంధీజీ ఫౌండేషన్ లక్ష్యమని అన్నారు. గాంధీజీ ఫౌండేషన్ పేదల పక్షపాతి అని, ప్రాణం ఉన్నంతవరకు నిరుపేదలకు సేవ చేస్తూనే ఉంటామని, పేదలకు సేవ చేయడంలో ఉన్న ఆనందం మరి ఎక్కడ లభించదని అన్నారు.మా గాంధీజీ విద్యాసంస్థల ద్వారా తల్లిదండ్రులు లేని పేద విద్యార్థులకు చాలా తక్కువ ఫీజులతో విద్యనందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, గాంధీజీ విద్యాసంస్థల ప్రిన్సిపాల్స్ పులిపాటి రాధిక, చిలుకూరి రామేశ్వరి, బోడ యాదయ్య, బుషిపాక యాదగిరి, బోడ విజయ్,గోపి తదితరులు పాల్గొన్నారు.

# మియాపూర్ లో బీజేపీ నాయకుల సంబరాలు..

రానున్న రోజుల్లో తెలంగాణలోనూ పాగా వేస్తాం...




**మియాపూర్ ప్రభాత సూర్య :** బెంగాల్ లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ విజయ దుందుభి మోగించి, అధికారం లోకి రావడం పట్ల శేరిలింగంపల్లి నియోజకవర్గంలోనీ ఉమ్మడి మియాపూర్ డివిజన్ కు చెందిన బిజెపి నాయకులు టపాసులు కాల్చి, మిఠాయిలు పంచుకుని సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షుడు ఆకుల లక్ష్మణ్, గుండె గణేష్ ముదిరాజ్ లు మాట్లాడుతూ దేశంలో మోడీ పాలనను చూసి జనం బీజేపీ పార్టీ కి పట్టం కట్టారని, ఇక ముందు ఏ రాష్ట్రంలో ఎన్నికలు జరిగినా ఇవే ఫలితాలు వాటాయని తెలిపారు. బెంగాల్ లో అరాచక పాలనకు చరమ గీతం పాడి, కమలానికి పట్టం కట్టిన అక్కడి ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని, అక్కడి ప్రజలకు విముక్తి కలిగిందన్నారు. అవినీతి పాలకులకు ఇక నుండి రాజకీయ జీవితం ఉండదని, తెలంగాణలోనూ రాబోయే ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







# కైలాసపురం రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు...

**ఆలేరు మే 5 ప్రభాత సూర్య:** యాదాద్రి భువనగిరి జిల్లా కైలాసపురం కాచారం దేవాలయంలో శ్రీ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో వైశాఖమాసం సందర్భంగా మంగళవారం రోజున కైలాస పురం రేణుక ఎల్లమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించిన జనగామ నివాసకులు మల్కాపురం ప్రమోద్ దేవిక. మంగళవారం అమ్మవారికి చీరే సారే మామిడిపండ్ల పట్టి ముత్తైదువులకు పసుపు,బొట్టు అలాగే దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజ్జాల నాగరాజు, లక్ష్మీ ప్రసన్న మేడ్చల్ జిల్లా అసోసియేషన్ కోశాధికారి, హైదరాబాద్, అనంత పల్లి సర్పంచ్ చిలుక బాబు, మార్కండేయ, కల్పన, చిత్ర, శ్రావ్య , వేములవాడ వాస్తవ్యులు ఉప్పల శ్రీనివాస్ గుప్తా జన్మదిన సందర్భంగా ఆలయంలో ప్రత్యేకంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘ నాయకులు రఘునాథపురం బిజ్జాల ఈశ్వర్ గుప్తా, బిజ్జాల నరసింహులు గుప్తా, హైదరాబాద్ వాస్తవ్యులు రాయల్ చాలెంజ్ వాటర్ డిస్ట్రిబ్యూటర్ ల గోపి లావణ్య, సిద్దిపేట వాస్తవ్యులైన ఉప్పరపల్లి రోహిత్ ఝాన్సీ,గాజుల చంద్రమౌళి సుమలత, వరంగల్ జిల్లా మహిళ నాయకురాలు మరియు మల్కాపురం ప్రమోద్ దేవిక ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఇట్టి కార్యక్రమం డా॥ వంగపల్లి అంజయ స్వామి గార్ల ఆధ్వర్యంలో జరిగింది.

# తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట ప్రణాళిక

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

జలమండలి అధికారులతో సమీక్ష.



**పటాన్చెరు, మే 5,ప్రభాత సూర్య :** పటాన్చెరు మండలం లోని ప్రస్తుత వేసవి కాలంలో కాలనీలలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని.. నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పరిస్థితులను సమీక్షించాలని జలమండలి అధికారులకు పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సూచించారు. మంగళవారం సాయంత్రం పటాన్చెరు డివిజన్ పరిధిలోని కాంప కార్యాలయంలో అమీన్పూర్ సర్కిల్, పటాన్చెరు సర్కిల్ జలమండలి అధికారులతో తాగునీటి పంపిణీ పై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి ఆటంకాలు లేకుండా తాగునీరు అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని తెలిపారు. సరిపడ నీరు అందించలేని పక్షంలో.. నూతన బోర్లు వేయడంతో పాటు.. ట్యాంకర్ల ద్వారా నీటిని అందించాలని ఆదేశించారు. నూతన కాలనీలకు సైతం మంచినీటి సరఫరా అందించేందుకు పైపులైన్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఇప్పటికే ఈ అంశంపై జలమండలి అండి అశోక్ రెడ్డితో సైతం చర్చించడం జరిగిందని గుర్తు చేశారు. నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ సరఫరా తీరుపై సమీక్షించాలని కోరారు. మంచినీటి పంపిణీ పై ప్రజల నుండి ఫిర్యాదులు తలెత్తకుండా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అన్నారు. ప్రధానంగా నీటి కొరత ఉన్న ప్రాంతాలను గుర్తించి, ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని తెలిపారు. పాడైన బోర్లు, పైపులైన్‌ల మరమ్మతులు వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఇందుకు అధికారులు స్పందిస్తూ..ఇప్పటికే సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి చర్యలు ప్రారంభించినట్లు తెలిపారు. అవసరమైన చోట కొత్త బోర్లు త్రవ్వడం, నిల్వ ట్యాంకుల శుభ్రపరిచే పనులు చేపడుతున్నామని వివరించారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో జలమండలి డీజీఎం లు శివకుమార్, శ్రీనివాసరావు, మేనేజర్లు ప్రవీణ్, శ్రీకాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రామకృష్ణ రెడ్డి జన్మదిన వేడుకలు.....

**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** శేరిలింగంపల్లి నియోజకవర్గం దీప్తిశ్రీనగర్ లో మున్సిపల్ శానిటేషన్ డిపార్ట్మెంట్ రామకృష్ణ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. తోటి ఎంప్లాయిస్ తో కలిసి జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషం గా ఉంది అని ఈ సందర్భంగా వారు అన్నారు



# పారదర్శకతతో సంక్షేమ పథకాల అమలు..

**అభివృద్ధి, సంక్షేమమే మా తొలి ప్రాధాన్యత: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి.**

**226 మంది లబ్ధిదారులకు రెండు కోట్ల 26 లక్షల రూపాయల విలువైన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ.**

**పాల్గొన్న అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి.**





**అమీన్ పూర్, మే 5,(నినాదం ):** అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తూ పూర్తి పారదర్శక పాలన అందిస్తున్నామని పటాన్‌చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం పటాన్‌చెరులోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో.. రామచంద్రాపురం, పటాన్‌చెరు మరియు అమీన్‌పూర్ రెవెన్యూ మండలాల పరిధిలోని 226 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా మంజూరైన చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ఎమ్మెల్యే తో కలిసి లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ముఖ్యంగా అమీన్‌పూర్ పరిధిలోని 57 మంది లబ్ధిదారులకు ఈ పథకాల కింద చెక్కులను పంపిణీ చేయడం జరిగింది.

**ఆడబిడ్డల పెళ్లి భారం కాకూడదనే...**

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం పేద, బడుగు, బలహీన వర్గాల కుటుంబాలకు ఆడపిల్ల పెళ్లి భారం కాకూడదన్న సమున్నత లక్ష్యంతో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి విప్లవాత్మక పథకాలను ప్రవేశపెట్టారని గుర్తు చేశారు.ప్రజల ఆర్థిక అభ్యున్నతే లక్ష్యం: పటాన్‌చెరు నియోజకవర్గం వ్యాప్తంగా ప్రజల సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకు తొలి ప్రాధాన్యత ఇస్తూ వారి ఆర్థిక అభ్యున్నతికి పాటుపడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని వివరించారు. నియోజకవర్గ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ముఖ్య నాయకులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.



## మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ కి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేసిన బేరి రామచంద్ర యాదవ్....

**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** మాజీ ఎంపీ, తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బీసీ కులాల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్. మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ పుట్టిన రోజు సందర్భంగా ప్రత్యేకంగా సత్కరించారు. పూల మాలలతో, శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ అంజన్ కుమార్ యాదవ్ మంచి పదవులు చేపట్టి బీసీలకు, ఎస్సీ, ఎస్టీలకు మరింత సహాయ సహకారం అందించాలని కోరారు. పేద బడుగు బలహీన వర్గాలకు సేవలు అందించాలన్నారు.

## చదువు రాని వాళ్లకు అక్షరాలు నేర్పే ఉల్లాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి మున్సిపల్ చైర్మన్ సుధా బాలకృష్ణ




**మిర్యాలగూడ మే 5:- (ప్రభాత సూర్య):** అక్షరాస్యులు చేసే మహత్తర కార్యక్రమం ఉల్లాస్ ప్రోగ్రాం విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్మన్ చిలుకూరు సుధా బాలకృష్ణ కోరారు. మంగళవారం మున్సిపాలిటీ మీటింగ్ హాలులో పట్టణ పేదరిక నిర్మూలన కార్యక్రమం (మెప్మా)ఆధ్వర్యంలో ఉల్లాస్ ప్రోగ్రాం అమ్మకు అక్షరామాల అనే కార్యక్రమంలో భాగంగా మెప్మా రిసోర్స్ పర్సన్స్, ఎస్ఎల్ఎఫ్ అధ్యక్షులు, ఎస్ఎల్ఎఫ్ ఓబీ సభ్యులకు శిక్షణ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ చదువురాని వాళ్లకు చదువు చెప్పి చదవడం రాయడం అక్షరాలను అంకెలను గుర్తించడం నేర్పే ఉల్లాస కార్యక్రమం చాలా ఉత్తమమైనదన్నారు. అంతే కాకుండా చదువు రాకుండా ఉండి సమస్యలతో బాధపడకుండా మహిళలకు రక్షణ కల్పించడానికి కార్యక్రమం ఎంతో బోధపడుతుందన్నారు. ఆత్మవిశ్వాసాన్ని మహిళా సాధికారతలో భాగంగా 18 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల వయసుగల మహిళలకు అక్షరజ్ఞానం అందించడం అనేది చాలా ఉత్తమ మార్గమన్నారు. సమావేశంలో మెప్మా టిఎంసి బక్కయ్య సిఆర్పిలు పద్మ, రమాదేవి, కమ్యూనిటీ ఆర్గనైజర్లు ఎం.శ్రీనివాస్ వెంకటేశ్వర్లు, సతీష్, రిసోర్స్ పర్సన్స్ పాల్గొన్నారు



# గీతం సైన్స్ కోర్సుల అడ్మిషన్ల కోసం మే 17న ప్రవేశ పరీక్ష

**పటాన్చెరు, మే 5,ప్రభాత సూర్య :** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని స్కూల్ ఆఫ్ సైన్స్ యూజీ, పీజీ కోర్సులలో ప్రవేశాల కోసం మే 17న గీతం అడ్మిషన్ టెస్ట్ (గాట్-2026, మూడో దశ)ను నిర్వహించనుంది. ఆసక్తి గల అభ్యర్థులు మే 14వ తేదీలోగా విశ్వవిద్యాలయ అధికారక పోర్టల్ ద్వారా తమ దరఖాస్తులను ఆన్ లైన్లో సమర్పించవచ్చని స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.రెజా మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. యూజీసీ గుర్తింపుతో పాటు నాక్ ఏంం గ్రేడ్ తో అక్రిడిటేషన్ పొందిన స్కూల్ ఆఫ్ సైన్స్ అంతర్ విభాగ విద్య, అధునాతన పరిశోధనలకు ఒక అగ్రగామి కేంద్రంగా ఆవిర్భవించిందన్నారు. ప్రపంచవ్యాప్త అనుభవం కలిగిన అనుభవజ్ఞులైన అధ్యాపకుల మద్దతుతో, ఆవిష్కరణ, డీప్-టెక్ పరిశోధన, వ్యవస్థాపకతను ప్రోత్సహించే ఒక చైతన్యవంతమైన విద్య వాతావరణాన్ని స్కూల్ ఆఫ్ సైన్స్ అందిస్తోందని తెలిపారు. ఈ స్కూల్ యూజీ స్థాయిలో నాలుగు సంవత్సరాల నిడివి గల బీఎస్సీ కోర్సులను అందిస్తోందన్నారు. బయో టెక్నాలజీ, కెమిస్ట్రీ, ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, మైక్రోబయాలజీ, ఫిజిక్స్, స్టాటిస్టిక్స్ లో (ఆనర్స్) కోర్సులతో పాటు, మేనేజ్ మెంట్, సోషల్ సైన్సెస్, డేటా సైన్స్, క్వాంటం కంప్యూటింగ్ లో ఫ్లెక్సిబుల్ మైనర్ ఆప్షన్లు కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వీటితో పాటు రెండు ప్రధాన వృత్తిపరమైన కోర్సులను కూడా అందజేస్తున్నామన్నారు. బీఎస్సీ కంప్యూటర్ సైన్స్, కాగ్నిటివ్ సిస్టమ్స్ (మూడేళ్ల కోర్సు) కంప్యూటింగ్, కాగ్నిటివ్ సైన్సెస్ ను మిళితం చేసే బహుళ విషయక కోర్సని, ఇది కృత్రిమ మేధస్సు, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలతో పరిశ్రమ డిమాండ్ కు అనుగుణంగా రూపొందించినట్టు తెలిపారు. ఐదేళ్ల నిడివి గల బి-ఆప్టోమెట్రీ కోర్సును ఎల్.వి.ప్రసాద్ ఐ ఇన్ స్టిట్యూట్ సహకారంతో అందిస్తున్నామని, బలమైన క్లినికల్ శిక్షణ, ఉపాధి అవకాశాలతో నైపుణ్యం కలిగిన నేత్ర సంరక్షణ నిపుణులను తయారు చేస్తున్నామన్నారు. ఇక, పీజీ స్థాయిలో, బయెటెక్నాలజీ, కెమిస్ట్రీ (అనలిటికల్, ఆర్గానిక్, ఫార్మాస్యూటికల్ స్పెషలైజేషన్లు), డేటా సైన్స్, ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, ఫిజిక్స్ (మెటీరియల్ సైన్స్)లో రెండేళ్ల ఎమ్మెస్సీ కోర్సులను అందిస్తున్నట్టు తెలిపారు. ఫెలోషిప్ మద్దతుతో కూడిన ఫుల్-టైమ్ పీహెచ్.డీ. కోర్సులు కూడా పలు విభాగాలలో అందుబాటులో ఉన్నాయన్నారు. భవిష్యత్తు-కేంద్రీకృత పాఠ్యప్రణాళికను డాక్టర్ రెజా వివరిస్తూ, ప్రపంచ పారిశ్రామిక అవసరాలను తీర్చడానికి డేటా సైన్స్, క్వాంటం సైన్స్ వంటి అధునాతన రంగాలను ఆయా కోర్సులలో పొందుపరిచామని తెలిపారు. విద్యార్థులు ప్రారంభ దశలోనే పరిశోధన అనుభవాన్ని, రెండో ఏడాది నుంచే ఇంటర్న్ షిప్, ప్రముఖ శాస్త్రవేత్తలు, పరిశ్రమ నిపుణులతో ముఖాముఖితో ప్రయోజనం పొందుతారన్నారు. ఐఐటీ, సీఎస్ఐఆర్, బాబా అణు పరిశోధనా సంస్థ, డీఆర్డీవో వంటి ప్రముఖ సంస్థలతో పాటు డాక్టర్ రెడ్డీస్, టీసీఎస్ వంటి పారిశ్రామిక దిగ్గజాలతో బలమైన సహకారాలను కొనసాగిస్తూ, పటిష్టమైన పరిశోధనా అవకాశాలను, ప్రాంగణ నియామకాలను అందిస్తున్నట్టు ఆయన వివరించారు. అలాగే ప్రతిభావంతులైన విద్యార్థులు ఉపకార వేతనాల (స్కాలర్ షిప్పులు)ను అందిస్తున్నామన్నారు. జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షలలో పొందిన చెల్లుబాటయ్యే స్కోరుతో నేరుగా మే 17న వ్యక్తిగత ఇంటర్వ్యూకు హాజరు కావచ్చని తెలిపారు. దరఖాస్తులు, ఇతర వివరాల కోసం www.gitam.eduను సందర్శించాలని లేదా హెల్ప్ లైన్ 888 498 4000ను సంప్రదించాలని డాక్టర్ రెజా సూచించారు.

# ముద్దంగుల తిరుపతి ఆధ్వర్యంలో మియాపూర్ లో చలివేంద్రం ప్రారంభం..



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** చలివేంద్రం ప్రారంభం, నిర్వహణ అనేది సేవాభావాన్ని ప్రతిబింబించే గొప్ప కార్యక్రమం అని డీసీసీ అధ్యక్షులు చైర్మన్ చల్లా నరసింహరెడ్డి అన్నారు.వేసవికాలంలో దాహంతో అల్లాడిపోతున్న ప్రజలకు చల్లని త్రాగునీరు అందించడం నిజమైన మానవత్వానికి ఉదాహరణ అని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. సోమవారం రోజు మియాపూర్ డివిజన్ పరిధిలోని న్యూ కాలనీ మెయిన్ రోడు వద్ద మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, టి పి సి సి లేబర్ సెల్ గ్రేటర్ హైదరాబాద్ జనరల్ సెక్రటరీ ముద్దంగుల తిరుపతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని డీసీసీ అధ్యక్షులు చైర్మన్ చల్లా నరసింహ రెడ్డి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ ఎంబీసీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ జెరిపేటి జైపాల్, మియాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, టీపీసీసీ రాష్ట్ర లేబర్ సెల్ ఉపాధ్యక్షులు శ్రామిక శక్తి అవార్డు గ్రహీత నల్ల సంజీవరెడ్డి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కోర్డినేటర్ రఘునందన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రవీందర్ రావు, నాయకులు ప్రభాకర్ రెడ్డి, వీరేందర్ గౌడ్ ఇతర నాయకులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ: ఈ వేసవి కాలంలో ప్రజలకు చల్లని త్రాగునీరు అందించడం ఒక గొప్ప సేవ.నీరు జీవం' అని మనం చెప్పుకుంటాం.ఆ జీవాన్ని కాపాడటానికి మనం చేస్తున్న ఈ చిన్న ప్రయత్నం ఎంతో విలువైనదని అన్నారు.ఈ చలివేంద్రం ద్వారా ప్రతి ఒక్కరికీ ఉచితంగా శుద్ధమైన నీరు అందించడం ద్వారా సమాజానికి సేవ చేయడం ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు..ఈ కార్యక్రమంలో టీపీసీసీ లేబర్ సెల్ అధ్యక్షులు మోహనరెడ్డి, బి సి సంఘం ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు భేరీ రాంచందర్ యాదవ్, ఆర్ కే సాయన్న, కంటేస్టెడ్ కార్పొరేటర్లు ఇలియాస్ షరీఫ్, బండారు మోహన్ ముదిరాజ్ , అట్టేపల్లి రాంప్రభు, రేపన్ బిక్షపతి, మహేందర్ ముదిరాజ్, గంగాధర్రావు , రాజన్, బి.ఎస్.ఎన్ కిషోర్, బి ఎస్ ఎన్ సాయి, మహ్మద్ ఖాజా, తాండ్ర రామచందర్ గౌడ్, దోర్నాల రవి కుమార్, వెంకట్ రెడ్డి, కట్ల శేఖర్ రెడ్డి, వెంకన్న, శ్రీహరి గౌడ్, కృష్ణ, నరేందర్ ముదిరాజ్, శేఖర్, పూజారి గిరయ్య, గోల్కొండ తిమ్మరాజు, మోదిన గిరి, బాబు, పులి భీమయ్య, ముద్దంగుల గిరి, గోల్కొండ శేఖర్, సాంబయ్య, నరేష్, జెరిపేటి ఈశ్వర్, గుంజ నగేశ్ , మల్లికార్జున రావు, మారుతీ రావు, ఆకుల లక్ష్మణ్, మన్నే సురేష్ ముదిరాజ్, విజయేంద్రసింగ్, విజయ్ ముదిరాజ్, సత్యం, శంకర్ నాయక్, దుర్గేష్ మహిళా నాయకురాలు లు బ్లాక్ అధ్యక్షులు ఉయ్యూరు శ్రీదేవి, సంగీత గౌడ్, శాంత, సుప్రజ తదితరులు పాల్గొన్నారు.



## ధర్వేశిపురంలో ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

**నల్గొండ ప్రభాత సూర్య:** నల్గొండ జిల్లా కనగల్ మండలం ధర్వేశిపురం గ్రామంలో మంగళవారం రైతు వారంలో భాగంగా, ఉద్యానశాఖ తరపున నల్గొండ నియోజకవర్గ ఉద్యాన అధికారి పిన్నపురెడ్డి అనంత రెడ్డి అధ్యక్షతన జరిగిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రైతులకు ఉద్యాన పంటలు, ఆయిల్ పామ్ సాగు, బాంబు పంట సాగు ,వివిధ.రకాల యంత్ర పరికరాలు,పనిముట్లు,పిచికారి సాధనాలు, వివిధ ఉద్యాన పథకాలకు సంబంధించిన రాయితీలు, పట్టుపురుగుల పెంపకం, కూరగాయల సాగు వంటి విషయాలపై అవగాహన కల్పించడం జరిగింది. వరి పత్తి వంటి అధిక విస్తీర్ణంలో సాగు చేయబడుతున్న పంటల నుండి వాణిజ్య ఉద్యాన పంటల వైపు రైతులు దృష్టి సారించి శ్రమను తగ్గించి తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి, నాణ్యతతో కూడిన పంటలను సాగు చేసి ఐదు రెట్ల ఆదాయాన్ని ఇచ్చే నూతన పంటలను సాగు చేస్తూ మార్కెట్ వసతి కలిగిన ఉత్పత్తులను సహజ మరియు ప్రకృతి సిద్ధమైన సేద్యాన్ని ఎం, పర్యావరణహితంగా సమీకృత వ్యవసాయాన్ని సాగించడం ద్వారా ఉత్తమ ఫలితాలు పొందివొచ్చని రైతులకు సూచించడమైనది. ఈ కార్యక్రమంలో జూకిరి రమేష్ నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్, పాశం సంపత్ రెడ్డి పిఎసిఎస్ డైరెక్టర్, రాయల్ శేఖర్ ధర్వేశిపురం సర్పంచ్, శ్రవణ్ కుమార్ డి ఏ ఓ, అమరేందర్ గౌడ్, ఏవో కనగల్, శ్రీనివాస్ ఏవో నల్గొండ, ఉద్యానవన శాఖ అధికారి పిన్నపురెడ్డి అనంతరెడ్డి నల్గొండ నియోజకవర్గ తదితరులు పాల్గొన్నారు





# ఉద్యాన పంటలు, ఆయిల్ పామ్ సాగుపై అవగాహన సదస్సు

## ఆయిల్ పామ్ సాగు వల్ల రైతులు లాభాలు పొందవచ్చు

**మిర్యాలగూడ మే 5:-( ప్రభాత సూర్య ):** రైతులు లాభాలు పొందాలంటే ప్రత్యామ్నాయ పంట ముఖ్యంగా పామ్ ఆయిల్ సాగు చేయాలని మిర్యాలగూడ వ్యవసాయ శాఖ ఇంచార్జి అసిస్టెంట్ డైరెక్టర్, ఎంఎఓ మేకల ఋష్యేం ద్రమణి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక – 99 రోజుల ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న రైతు వారోత్సవాల్లో భాగంగా ఉద్యాన పంటలు, ఆయిల్ పామ్ సాగుపై అవగాహన సదస్సు మంగళవారం లక్ష్మారెడ్డి ఫంక్షన్ హాల్ 99 రోజుల లక్ష్యాల్లో భాగంగా రైతులకు శిక్షణ ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెంపుపై ప్రత్యేక దృష్టి నీటి పొదుపు, ఆధునిక పద్ధతుల్లో ఉద్యాన పంటల సాగు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక – 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా మంగళవారం దామరచర్ల మండలంలో రైతు వారోత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో ఉద్యాన పంటల సాగు, ఆయిల్ పామ్ విస్తీర్ణం పెంపు, ప్రత్యామ్నాయ పంటల సాగు అనే అంశంపై రైతులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.సదస్సులో వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు మాట్లాడుతూ సాంప్రదాయ పంటల కంటే ఆయిల్ పామ్ సాగు రైతులకు దీర్ఘకాలికంగా అధిక లాభాలను అందిస్తుందన్నారు. దీనికి ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీలు, డ్రిప్ ఇరిగేషన్ సౌకర్యాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాబోయే కాలంలో జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణాన్ని గణనీయంగా పెంచడమే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. ప్రత్యామ్నాయ పంటలు – ఆధునిక విధానాలుకేవలం వరి, పత్తి వంటి పంటలపైనే ఆధారపడకుండా, తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయాన్ని ఇచ్చే కూరగాయలు, పండ్లు, పూల సాగు వంటి ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపాలని అధికారులు రైతులకు సూచించారు. మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా పంట మార్పిడి పద్ధతులను పాటించాలన్నారు.సదస్సులో సర్పంచ్ బంటు. రేణుక సిరి, ఉద్యాన శాఖ అధికారిని షేక్ నసీమా, అగ్రికల్చర్ ఎడిఎ రుషేంద్ర మణి, శాస్త్రవేత్త నళిని, ఆయిల్ పామ్ వైస్ ప్రెసిడెంట్ నరసింహారెడ్డి, సీడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కృష్ణవేణి, ఆయిల్ పామ్ పతంజలి ఫుడ్ కార్పొరేషన్ మధుసూదన్ రెడ్డి, ఆయిల్ పామ్ ఫీల్డ్ స్టాఫ్, ఏఇఓలు హెచ్ఇఓ,స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యవసాయ విస్తరణ అధికారులు (ఎఇఓలు) అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. రైతుల సందేహాలను అధికారులు నివృత్తి చేసి, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలపై కరపత్రాలను పంపిణీ చేశారు.

# మతిస్థిమితం కోల్పోయిన తల్లి వద్ద నుండి అదృశ్యమైన 7 ఏండ్ల చిన్నారి

## 10 రోజులుగా పాప ఆచూకీకై పోలీసుల విశ్వ ప్రయత్నంతో క్షేమంగా చేరుకున్నది ..డీఎస్పీ రాజశేఖర్ రాజు



**మిర్యాలగూడ మే 5:- (ప్రభాత సూర్య):** ఈ నెల 4 రాత్రి 30 మంది సిబ్బందితో మిర్యాలగూడ పట్టణంలో ప్రతి అడుగు గాలించి పోలీసుల భగీరథ ప్రయత్నంతో పోలీసుల వద్దకు ఏడేళ్ల పాప చేరినట్టు డిఎస్పీ కె.రాజశేఖర్ రాజు విలేఖరులకు మంగళవారం సాయంత్రం తెలిపారు. మిర్యాలగూడ పట్టణం రాజీవ్ నగర్ కు చెందిన ఏడేళ్ల దివ్య ఏప్రిల్ 5న తప్పి పోగా ఫిర్యాదు చేసిన 24 గంటల్లో చేదించి క్షేమంగా తల్లికి అప్పగించామన్నారు. సుమారు 2 సంవత్సరాల క్రితం భర్త సంతోష్ మరణించడంతో ఆమె మానసికంగా ఇబ్బంది పడి మతిస్థిమితం లేకపోవడంతో పిల్లల పాలన చూసుకోలేని పరిస్థితి ఏర్పడింది అందువల్ల పిల్లల సంరక్షణ భాధ్యతను లక్ష్మి అమ్మమ్మ తొణుగురు దుర్గ తీసుకున్నారు. అయితే దివ్య కొన్ని సార్లు ఎవరికీ చెప్పకుండా తన తల్లి వద్ద నుండి కుమార్తె లక్ష్మిని తీసుకొని వెళ్ళి మానసిక అస్థిర స్థితిలో తిరుగుతూ తర్వాత ఇంటికి తిరిగి వస్తుండేదన్నారు.ఈ క్రమంలో ఏప్రిల్ 25న మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో 7 సంవత్సరాల కుమార్తెను దివ్య తీసుకుని బయటికి వెళ్లింది అనంతరం ఆదివారం సాయంత్రం దివ్య ఒంటరిగా ఇంటికి తిరిగి వచ్చి పాప లక్ష్మి గురించి తల్లికి స్పష్టమైన సమాచారం ఇవ్వలేదు.ఈ క్రమంలో కుటుంబ సభ్యులు లక్ష్మిని వివిద ప్రదేశాలలో వెతికినా ఎక్కడా కనిపించలేదు దీంతో ఏప్రిల్ 27న తొణుగురు దుర్గ మిర్యాలగూడ 2 టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా పోలీసులు వెంటనే కేసు నమోదు చేసుకుని అన్నీ పోలీస్ స్టేషన్ లకు సమాచారమిచ్చి, అన్నీ బహిరంగ ప్రదేశాలలో పోస్టర్లు అతికించి, సోషల్ మీడియాలో పోస్ట్ చేసి పాప ఆచూకీ కనుగొనేందుకు గత 10 రోజుల నుండి విశ్వ ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయింది.దాంతో 4న మిర్యాలగూడ ఒన్ టౌన్ పోలీసు స్టేషన్ లో పత్రిక సమావేశంలో పోలీసులు సమాచారాన్ని మీడియా ద్వారా తెలియ పరచారు. ఆఖరి ప్రయత్నంగా మిర్యాలగూడ పోలీసులు డీఎస్పీ కె.రాజశేఖర్ రాజు, మిర్యాలగూడ 1 టౌన్ సీఐ నాగభూషణరావు, 2 టౌన్ సీఐ సోమనర్సయ్య, ఒన్ టౌన్ ఎస్ఐ ఎ.సైదిరెడ్డిలు 30 మంది సిబ్బందితో మిర్యాలగూడ టౌన్ ను 30 భాగాలుగా విభజించి తీవ్ర గాలింపు చేపట్టగా గత 10 రోజులుగా పాపకు ఆశ్రయమిస్తున్నఒక మహిళ తెలుసుకుని మంగళవారం పాపను పోలీసులకు అప్పగించారు. తల్లి, అమ్మమ్మ సమక్షంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ, మిర్యాలగూడ ఐసీడిఎస్ అర్బన్ ప్రాజెక్టు ఇంచార్జి సీడీపీఓ కె.నాగమణికి అప్పగించారు. ఆమె నల్లగొండ బాలసదన్ కు పంపించారు. పాప ఆచూకి కనుగొనే విషయంలో పాపను సురక్షిత ప్రదేశానికి తరలించడంలో సహకరించిన మీడియా మిత్రులు, మిర్యాలగూడ పోలీసు సిబ్బందిని నల్లగొండ ఎస్పీ ప్రత్యేకంగా అభినదించారు.

# ప్రజా పాటల పెద్దన్న అరుణోదయ రామారావుకు విప్లవ జోహార్లు..

## అరుణోదయ యాదాద్రి జిల్లా కార్యవర్గం..



**ఆలేరు మే 5 ప్రభాత సూర్య:** జీవితాంతం ప్రజల కోసమే తన గొంతుని ధారపోసిన ప్రజాపాటల అరుణోదయ రామారావుకు యాదాద్రి జిల్లా అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య విప్లవ జోహార్లు అర్పిస్తుందని జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శికిలం కుమారస్వామి, ఎలగందుల సిద్ధులు అన్నారు. అరుణోదయ రామారావు ఏడవ వర్ధంతి సందర్భంగా, ఆలేరు మున్సిపాలిటీలో న్యూడెమోక్రసీ కార్యాలయంలో వర్ధంతి కార్యక్రమాన్ని అరుణోదయ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కుమారస్వామి, సిద్ధులు మాట్లాడుతూ అరుణోదయ రామారావన్న తను బ్రతికున్నంత కాలం ప్రజల కోసమే పాటలు పాడి, ప్రజల జీవితాలని, ప్రజా సమస్యలనే పాటలు పాడాడని, వారి సమస్యల పరిష్కారం కోసం తన గొంతునీ, జీవితాన్ని దారపోసినాడని, ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ కళారూపాలు ప్రదర్శించారని తెలిపారు. ప్రజల్ని చైతన్యపరచడంలో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్యలో ముందుండి నడిచాడని అన్నారు. సంస్థ వ్యవస్థాపకులైన కానూరి తాత, నాగన్నలతో నిలబడి సంఘాన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తరింప చేశాడని, అరుణోదయ రామారావు అన్న గొంతు వింటే పార్టీకి సంబంధం లేని వాళ్ళు కూడా వచ్చి ఆ సమావేశాల్లో కూర్చునేవాళ్ళని, రాజ్యహింస, మతోన్మాదం, ధరల పెరుగుదల, తెలంగాణ ఉద్యమం ఇలా ఎన్నో పోరాటాల్లో అరుణోదయ రామారావు తన గొంతుతో ఆ ఉద్యమాలని ఉధృతం చేశాడని తెలిపారు, తన పాటలకు ఆకర్షితులైన సినిమా రంగం వాళ్ళు, ప్రభుత్వాలు రామారావు తమ వైపు తిప్పుకోవాలని ఎన్ని ప్రయత్నాలు చేసినా వాటిని తిరస్కరించి, కళ కోసం కాదని కళ ప్రజల కోసమని, ప్రజల కోసమే, ప్రజల పాటలే పాడుతూ జీవించాడని, కేవలం పాటలే కాకుండా డప్పు వాయిద్యం, బుర్రకథలు, యక్షగానాలు మొదలగు వాటిని అద్భుతంగా నాటికల రూపంలో, ప్రభుత్వాల విధానాలను ప్రజల్లోకి సులువుగా చేరేలా ప్రదర్శనలు నిర్వహించేవాడని తెలిపారు. కళాకారులుగా మన బాధ్యతను నిర్వర్తించాలని, వారి అబద్ధపు ప్రచారాలని నమ్మకుండా, ప్రజలను చైతన్యం చేసేలా మన కళారూపాలు ఉండాలని ఈ సందర్భంగా వారు ప్రజా కళాకారులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్.జనార్ధన్, ఇక్కిరి సహదేవ్, పద్మ సుదర్శన్, మామిడాల బాలమల్లేశ్, మారుజోడు సిద్దేశ్వర్, బర్మ బాబు, తమ్మడి అంజయ్య మేకల వెంకటేష్, ఆర్.ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## హిట్ అండ్ రన్‌లో యువకుడు మృతి.....



**సైబరాబాద్ ప్రభాత సూర్య :** రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ ఎలక్ట్రిషియన్ దుర్మరణం చెందాడు. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం, ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన షాహజాద్ ఖాన్ (28) గచ్చిబౌలి డైమండ్ హిల్స్‌లో నివసిస్తూ హైప్లై కంపెనీలో ఎలక్ట్రిషియన్‌గా పనిచేస్తున్నాడు. సోమవారం రాత్రి సుమారు 11:30 గంటల సమయంలో మై హోమ్ ట్విట్జా భవనం సమీపంలో లక్స్ హాస్పిటల్స్ వైపు నుంచి స్కైవ్యూ భవనం వైపు రోడ్డు దాటుతుండగా, ఐకియా వైపు నుంచి బయోడైవర్సిటీ జంక్షన్ దిశగా అతివేగంగా వచ్చిన గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో షాహజాద్‌కు తలకు, ముఖానికి తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న సహచరుడు సహ్జాద్ అక్కడికి చేరుకుని మృతదేహాన్ని గుర్తించాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి పరారీలో ఉన్న వాహనం, డ్రైవర్‌ను గుర్తించేందుకు పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## పవిత్ర హజ్ యాత్రకు బయలుదేరిన షేక్ అఫ్జల్ కి అభినందనలు



**ఖమ్మం( ప్రభాత సూర్య ప్రతినిధి ):** పవిత్ర హజ్ మక్కా యాత్రకు కుటుంబ సభ్యులతో కలిసి బయలుదేరుతున్న ఖమ్మం జిల్లా ప్రభుత్వ ఆరోగ్య శాఖ ఉద్యోగి షేక్ అఫ్జల్ కి శుభాకాంక్షల వెల్లువ కురిసింది. ఈ సందర్భంగా ఎంపీజె జిల్లా అధ్యక్షులు షేక్ ఖాసిమ్ అఫ్జల్ నివాసానికి వెళ్లి సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఖాసిమ్ మాట్లాడుతూ హజ్ యాత్ర ప్రతి ముస్లింకి జీవితంలో ఒక మహత్తర ఆధ్యాత్మిక సాధనగా నిలుస్తుందని అల్లాహ్ దయతో అఫ్జల్ యాత్ర విజయవంతంగా సాఫల్యంగా పూర్తవ్వాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు స్నేహితులు సయ్యద్ అక్రమ్ తదితరులు అఫ్జల్ కి శుభాకాంక్షలు తెలియజేశారు.

## హుస్సేన్ బి వర్ధంతి సందర్భంగా వికలాంగులకు అన్నదానం



**ఖమ్మం(ప్రభాత సూర్య ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్ర నూర్ భాష దూదేకుల ముస్లిం మైనారిటీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు షేక్ బడే సాహెబ్ మాతృమూర్తి షేక్ హుస్సేన్ బి మూడో వర్ధంతి సందర్భంగా మంగళవారం నాడు ఇల్లందు రోడ్డులోని మదర్ థెరిసా మానసిక వికలాంగుల అనాధాశ్రమంలో వికలాంగులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఉష సంఘం అధికార ప్రతినిధి అన్వర్ పాషా నగర అధ్యక్షులు అన్వర్ పాషా జిల్లా కమిటీ సభ్యులు మస్తాన్ వలి రియల్ ఎస్టేట్ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఐ వి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ ఘనంగా జన్మదిన వేడుకలు...



**ఆలేరు మే 5 ప్రభాత సూర్య::** యాదాద్రి భువనగిరి జిల్లా ఐవిఎఫ్ కమిటీ ఆధ్వర్యంలో ఐ వి ఎఫ్ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ ఉప్పల శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ లో అల్పాహారం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఐ వి ఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు సారాబు సంతోష్ గుప్తా, జిల్లా కోశాధికారి తోట ప్రశాంత్,యూత్ జనరల్ సెక్రటరీ పడకంటి సందీప్,యూత్ ఉపాధ్యక్షుడు బచ్చు మణికంఠ తదితరులు పాల్గొన్నారు.



## ఈనెల 12న తెలంగాణ జనసమితి ప్లీనరి జయప్రదం చేయండి

### జిల్లా నాయకులు బట్టు రాజేందర్ నాయక్

### ప్లీనరి పోస్టర్ ఆవిష్కరించిన గోపగాని శంకర్రావు

**ఖమ్మం(ప్రభాత సూర్య ప్రతినిధి):** ఈనెల 12 న హైదరాబాద్ నెక్లేస్ రోడ్ జలవిహార్ లో జరగబోయే తెలంగాణ జన సమితి నాలుగో ప్లీనరి ని విజయవంతం చేయవలసిందిగా ఆ పార్టీ జిల్లా నాయకులు బట్టు రాజేందర్ నాయక్ కోరారు. ఖమ్మం నగరం లోని మయూరి సెంటర్లో తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద జరిగిన కార్యక్రమంలో తెలంగాణ జన సమితిరాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్రావు పాల్గొని పార్టీ ప్లీనరీ పోస్టర్ ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా బట్టు రాజేందర్ నాయక్ మాట్లాడుతూ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం నాయకత్వాన్ని బలపరుస్తూ 12 న జరగబోయే పార్టీ ప్లీనరీకి ప్రతి ఒక్కరు జిల్లా నలుమూలల నుంచి వేలాదిగా తరలి వెళ్లాలని పార్టీ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర మాజీ అధ్యక్షులు బెల్లంకొండ నాగేశ్వరరావు నాయకులు మాదాసి శ్రీనివాసరావు వెంకట్ రెడ్డి బీరెల్లి వాసు పగడాల శ్రీను మందడపు వెంకటేశ్వర్లు ఉపేంద్ర పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బయట ప్రాంతాల ట్రాన్స్‌జెండర్ వారికి బ్రిక్షాటనచేసే హక్కు లేదు: కస్తూరి..



**ఆలేరు, మే 5 ప్రభాత సూర్య:** ఆలేరు మండలంలో ట్రాన్స్‌జెండర్ స్థానికులకే బిక్షాటన చేసుకునే అవకాశం కల్పించాలని కస్తూరి డిమాండ్ చేశారు. మంగళవారం ఆలేరు రహదారి బంగ్లాలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ తాము గత 20 సంవత్సరాలుగా ఇక్కడే నివసిస్తున్నామని తెలిపారు.కొలనుపాక గ్రామానికి చెందిన జోగిని ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఇతర ప్రాంతాల నుంచి ట్రాన్స్‌జెండర్లను తీసుకువచ్చి బిక్షాటన చేయించడం సరైంది కాదని పేర్కొన్నారు. మండలానికి చెందిన వారైతే ఆధార్ కార్డు చూపించి బిక్షాటన చేయాలని డిమాండ్ చేశారు. బయట ప్రాంతాల వారు ట్రాన్స్‌జెండర్ పేరుతో గందరగోళం సృష్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఆలేరు మున్సిపల్ కో అప్షన్ సభ్యుల ఎన్నిక ఏకగ్రీవం..



**ఆలేరు మే 5 ప్రభాత సూర్య:** మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యుల ఎంపిక ఏకగ్రీవమైంది. మంగళవారం మున్సిపల్ కార్యాలయ భవనంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. నలుగురు కో ఆప్షన్స్ సభ్యుల ఎంపికపై నిర్వహించిన ఎన్నికలలో చింతకింది మురళీ,గుత్తా శమంతా రెడ్డి ఎమ్మెస్ విజయ్ కుమార్, ఇంతియాజ్ ఇర్ఫనా,లను కౌన్సిల్ సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు. అనంతరం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, మున్సిపల్ చైర్మన్ బీజాన బాలమణి భాస్కర్,మున్సిపల్ కమిషనర్ చేతుల మీదుగా వారికి నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ అంగిడి ఆంజనేయులు, కౌన్సిలర్లు వానరాసి మరియమ్మ మార్కు, మల్లెల సరిత శ్రీకాంత్, జెట్ట నిరజ సిద్ధులు, పస్తం ఆంజనేయులు, యాట శివ,జూకంటి సంపత్, బీజని కళ్యాణి మధు, పాకాల మౌనిక హరీష్ మరియు మున్సిపల్ మేనేజర్ జగన్మోహన్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యూట్యూబ్‌లో చూసి ప్లాన్.. భార్యకు పాలకోవా తినిపించి..

వైఎస్సార్ జిల్లా: ప్రొద్దుటూరులో వివాహిత పద్మజ అనుమానాస్పద మృతి కేసును పోలీసులు ఛేదించారు. కేసు వివరాలను ఏఎస్పీ విభుకృష్ణ మీడియాకు వెల్లడించారు. భర్త కిరణ్‌కుమార్.. పాలకోవలో విషం కలిపి హత్య చేసినట్లు పోలీసులు నిర్ధారించారు. కిరణ్‌కుమార్‌ను అరెస్టు చేసిన పోలీసులు.. మీడియా ఎదుట హాజరుపరిచారు. భర్త కిరణ్.. భార్య హత్యకు యూట్యూబ్‌లో శోధించి ప్లాన్ వేశాడు. హైదరాబాద్ నుంచి ప్రొద్దుటూరుకు కొరియర్ ద్వారా విషం తెప్పించిన భర్త.. పాలకోవాలో విషం కలిపి భార్యకు తినిపించడంతో ఆమె అపస్మారక స్థితిలోకి వెళ్ళింది. భార్య చనిపోయిందో లేదో అనుమానంతో భర్త కిరణ్.. ఆమె ముఖంపై దిండుతో నొక్కినట్లు ఏఎస్పీ వెల్లడించారు. భార్య లావుగా ఉండటం, తనను నిత్యం అనుమానిస్తోందన్న కారణంతోనే కిరణ్ హత్య చేసినట్లు పోలీసులు తేల్చారు.

# సెప్టిక్ షాక్తో మల్టీ ఆర్గన్ డిస్ఫంక్షన్ అక్యూట్ కిడ్నీ ఇంజరీ కేసును విజయవంతంగా నిర్వహించిన మలక్ పేట యశోదా ఆసుపత్రిలో వైద్యబృందం

**ఖమ్మం( ప్రభాత సూర్య ప్రతినిధి ):** ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మలక్ పేట యశోదా హాస్పిటల్ మూత్రపిండ వ్యాధుల వైద్యనిపుణులు డాక్టర్ చేతన్ వీరమనేని మాట్లాడుతూ ఇటీవలే ఖమ్మం జిల్లాకు చెందిన కోతపల్లి మంగమ్మ (51 ) దయాబెటిక్ హైపర్ టెన్షన్ ఉన్న రోగి తీవ్రమైన స్థితిలో ఆస్పత్రిలో చేరారు.ఆమెకు కమ్యూనిటీ అక్వైర్డ్ న్యూమోనియా తో పాటు సెప్టిక్ షాక్ మరియు మల్టీ ఆర్గన్ డిస్ఫంక్షన్ ఉన్నట్లు నిర్ధారణ అయింది.కాళ్లలో వాపు తీవ్ర శ్వాస ఇబ్బంది మూత్ర విసర్జన తగ్గడం వంటి లక్షణాలతో వచ్చారు.ఇది కిడ్నీ పనితీరు అకస్మికంగా దెబ్బతిన్నట్లు సూచించింది.అక్యూట్ కిడ్నీ ఇంజరి అనేది తీవ్రమైన మరియు ప్రాణాపాయ స్థితికి దారితీసే వ్యాధి.ఇది ఎక్కువగా తీవ్రమైన ఇన్ఫెక్షన్లు ముఖ్యంగా సెప్సిస్లో కలిసి కనిపిస్తుంది.ఇన్ఫెక్షన్ సెప్టిక్ షాక్ గా మారితే మల్టీ ఆర్గన్ డిస్ఫంక్షన్ సిండ్రోమ్ ఏర్పడి కిడ్నీలు సహా ముఖ్య అవయవాలపై ప్రభావం



చూపుతుంది.ప్రారంభ దశలో గుర్తించి సరైన చికిత్స అందిస్తే ఇది నియంత్రించవచ్చు. అలస్యమైతే అవయవ వైఫల్యం పెరిగి డయాలిసిసిపై ఆధారపడే పరిస్థితి లేదా మరణానికి కూడా దారితీసే ప్రమాదం ఉంటుంది.డెసిల్ రిప్లేస్ మెంట్ థెరపీ(ఆక్సిడల్స్ ఫిల్టర్) నిర్వహించి అనంతరం 2 సార్లు స్లీడ్ డయాలిసిస్ చేసాము. శ్వాస సంబంధిత చికిత్స ఊపిరితిత్తుల చుట్టూ చేరిన నీరు నిమోనియా ఇన్ఫెక్షను శక్తివంతమైన యాంటీబయోటిక్స్ ద్వారా అదుపులోకి వచ్చింది. గుండె పనితీరు పర్యవేక్షణ అక్యూట్ డీ కంపెన్సేటెడ్ హార్ట్ ఫెయిల్యూర్ కు చికిత్స అందించాము.సంక్లిష్ట లక్షణాల నియంత్రణ మూత్రంలో రక్తం పడటం హిమాచూరియా హీమోప్టైసిస్ వంటి క్లిష్టమైన సమస్యలకు నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో ప్రత్యేక చికిత్స చేసి నయం చేశామని పేర్కొన్నారు.ఈ కేసులో మలక్ పేట యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న అత్యాధునిక నెఫ్రాలజీ సేవలు ఖచ్చితమైన నిర్ధారణ సామర్థ్యాన్ని మరోసారి నిరూపించింది.దీర్ఘకాలిక కిడ్నీ వ్యాధితో పాటు ఊపిరితిత్తులు గుండెకు సంబంధించిన సంక్లిష్ట సమస్యలను సకాలంలో గుర్తించి సమర్థవంతంగా నిర్వహించడం ద్వారా అత్యవసర పరిస్థితులను కూడా విజయవంతంగా ఎదుర్కొనే సామర్థ్యాన్ని ఆసుపత్రి చాటిచెప్పిందని అత్యాధునిక డయాలసిస్ సదుపాయాలు నిపుణులైన వైద్య బృందం ఈ విజయానికి కీలకంగా నిలిచాయని పేర్కొన్నారు.

# మిర్యాలగూడ డబుల్ బెడ్ రూం ఇండ్ల ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలి







**మిర్యాలగూడ మే 5:-( ప్రభాత సూర్య ):** మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్ గ్రామపంచాయతీ శివారులో నిర్మాణం పూర్తి అయిన డబుల్ బెడ్ రూం ఇండ్ల కాలనీ ప్రారంభోత్సవానికి అవసర అన్ని ఏర్పాట్లను పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం ఆయన గుమస్తాల కాలనీలో చేపట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రారంభ ఏర్పాట్లను పరిశీలించారు. డబుల్ బెడ్ రూం ఇండ్ల కాలనీకి వచ్చే ప్రధాన రోడ్డుకు ఇరువైపులా చెత్తా, చెదారం, చెట్ల తొలగింపుతో పాటు, రోడ్డును డోజర్ తో గుంతలు పూడ్చి సమాంతరం చేయాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కాలనీలోని డ్రైన్లు త్రీఫేజ్ పవర్, ప్రతి ఇంటికి ఎర్తింగ్, కరెంట్ మీటర్లు ఏర్పాటు చేసేలా చూడాలని ఆర్ అండ్ బి ఎస్ ఈ శ్రీధర్ రెడ్డిని ఆదేశించారు. ప్రతి ఇంటిపై వాటర్ ట్యాంకులకు నీటిని ఎక్కించి నీటి సరఫరాను పరిశీలించాలని, అలాగే ప్రతి ఇంట్లో వైరింగ్ తో పాటు, ఎక్కడా ఇబ్బంది లేకుండా చూడాలన్నారు.అన్ని పనులు వేగంగా పూర్తి చేసి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రారంభానికి సిద్ధం చేయాలన్నారు. బుధవారంలోగా వాటర్ ట్యాంకులను నీటితో నింపడం ,ప్రతి ఇంటికి నీటి సరఫరాను తనిఖీ చేయడం పూర్తి చేయాలన్నారు. అలాగే ప్రతి ఇంట్లో టాప్ కనెక్షన్ తో పాటు, బల్బులు, ఇతర సౌకర్యాలు చూడాలన్నారు. ఎక్కడా ఓపెన్ డ్రైనేజీ ఉండడం, పైపులు పగిలిపోవడం లేదా భవిష్యత్తులో సమస్యలు వచ్చేలా ఉండకుండా చూడాలని ఆదేశించారు. రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇతర మంత్రులు, ప్రజా ప్రతినిధులు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కాలనీ ప్రారంభానికి హాజరు కానున్న దృష్ట్యా అవసరమైన అన్ని ఏర్పాట్లన్నీ చూడాలని, అలాగే ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసే సభా వేదిక, ఇతర ఏర్పాట్లను కూడా చేయాలని , అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, ఆర్ అండ్ బి ఎస్ఇ శ్రీధర్రెడ్డి, మిర్యాలగూడ ఇన్చార్జ్ ఆర్డిఓ జి.వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్, మున్సిపల్, ఇతర అధికారులు ఉన్నారు.

# ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య దిష్టిబొమ్మ దహనం...



**ఆలేరు, మే 5 ప్రభాత సూర్య:** ఆలేరు పట్టణంలో బీఆర్ఎస్ నాయకులు మంగళవారం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య దిష్టిబొమ్మను దహనం చేశారు. మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావుపై బీర్ల అయిలయ్య చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ మండల, పట్టణ కమిటీల ఆధ్వర్యంలో రాస్తారోకో, నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా నాయకులు 'ఖబర్దార్ అయిలయ్య', 'బీర్ల అయిలయ్య డౌన్ డౌన్' అంటూ వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే దిష్టిబొమ్మను దహనం చేసి తమ నిరసనను తెలియజేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్, మండల అధ్యక్షులు గంగుల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ఆరు సార్లు ఎమ్మెల్యేగా, ఇరిగేషన్, ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రిగా రాష్ట్రానికి విశేష సేవలు అందించిన హరీశ్ రావు లాంటి సీనియర్ నాయకుడిపై అసభ్యకర వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. పదవిలో ఉన్నామని విర్రవీగి మాట్లాడితే సహించబోమని హెచ్చరించారు. మాట్లాడేటప్పుడు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. అలాగే రాష్ట్రంలో వరిధాన్యం కొనుగోళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాల్లో 30 శాతం వరి కూడా కొనుగోలు కాలేదని, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో రైతులే ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. పరిపాలన చేతగాని కాంగ్రెస్ ప్రభుత్వం హరీష్ రావు పై ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతుందని అన్నారు.ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య వెంటనే తన వ్యాఖ్యలపై మాజీ మంత్రి హరీశ్ రావుకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. రైతులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టంగుటూరు గ్రామ సర్పంచ్ జూకంటి అనిల్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మొగులుగాని మల్లేష్ , ఆడెపు బాలస్వామి, మొరిగాడి వెంకటేష్ గౌడ్, ఏసి రెడ్డి మహేందర్ రెడ్డి, రచ్చ రామ్ నరసయ్య, కందుల శంకర్, పోరెడ్డి శ్రీనివాస్, మొరిగాడి అశోక్, బక్క రాంప్రసాద్, పాసికంటి శ్రీనివాస్, పూల శ్రవణ్, మామిడాల భాను, ఎండి జమాల్, ఎండి పాయెజ్, బాసాని ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# మోదీ పర్యటన నేపథ్యంలో బీజేపీపై తీవ్ర వ్యాఖ్యలు చేసిన కొండా సురేఖ

- ఈ నెల 10న తెలంగాణ పర్యటనకు వస్తున్న ప్రధాని మోదీ
- రాష్ట్రానికి రావాల్సిన నిధుల గురించి ఇక్కడి కేంద్ర మంత్రులు మాట్లాడటం లేదని విమర్శ
- గోదావరి పుష్కరాల కోసం రాష్ట్రానికి కేంద్రం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని మండిపాటు



ప్రధాని నరేంద్ర మోదీ ఈ నెల 10న తెలంగాణ పర్యటనకు వస్తున్న సంగతి తెలిసిందే. మోదీ హైదరాబాద్ సభ కోసం బీజేపీ శ్రేణులు భారీ ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. మోదీ పర్యటన నేపథ్యంలో, మంత్రి కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీ నేతలు కేవలం మీటింగ్‌లు పెట్టడం, 'జై శ్రీరామ్' అనడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. అలా అనడం వల్ల పైనుంచి నిధులు పడుతున్నాయా లేదా పథకాలు వస్తున్నాయా అని ఆమె ప్రశ్నించారు. ప్రధానిని పిలిపించి హిందీలో నాలుగు మాటలు చెప్పించి పంపడం తప్ప, రాష్ట్రానికి రావాల్సిన నిధుల గురించి ఇక్కడి కేంద్ర మంత్రులు కానీ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కానీ మాట్లాడటం లేదని ఆమె ధ్వజమెత్తారు. ముఖ్యంగా గోదావరి పుష్కరాల కోసం ఆంధ్రప్రదేశ్‌కు కోట్లాది రూపాయలు విడుదల చేసిన కేంద్రం, తెలంగాణకు మాత్రం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని ఆమె ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున సీఎం రేవంత్ రెడ్డి గారు రూ. 4,200 కోట్లు కేటాయించారని చెప్పారు. తెలంగాణపై బీజేపీకి ఏ మాత్రం ప్రేమ లేదని మండిపడ్డారు. అదేవిధంగా, బీఆర్ఎస్ పార్టీపై కూడా మంత్రి కొండా సురేఖ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. బీఆర్ఎస్ కళ్లు ఉండి చూడలేని, చెవులు ఉండి వినలేని పార్టీ అని మండిపడ్డారు. గత పదేళ్లలో రైతులను పట్టించుకోని వారు, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను చూసి ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం తెచ్చిన రైతు వ్యతిరేక నల్ల చట్టాలకు బీఆర్ఎస్ మద్దతు పలికిందని విమర్శించారు.



# రైతును రాజు చేసేంత వరకు విశ్రమించం: పొంగులేటి

**లక్ష రూపాయల రుణమాఫీ చేసేందుకు గత ప్రభుత్వం పదేళ్ల సమయం తీసుకుందన్న పొంగులేటి**

**గతంలో వరి వేస్తే ఉరి అనే పరిస్థితి ఉండేదన్న మంత్రి**

**సన్న వడ్లకు బోనస్ ఇస్తున్న ఏకైక ప్రభుత్వం తమదేనని వెల్లడి**

తమది రైతు పక్షపాత ప్రభుత్వం అని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. హనుమకొండలో జరిగిన 'మెగా రైతు మేళా'లో ఆయన మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతు పక్షపాత ప్రభుత్వం నడుస్తోందని చెప్పారు. లక్ష రూపాయల రుణమాఫీ చేయడానికి గత ప్రభుత్వం పదేళ్ల సమయం తీసుకుందని... కానీ తమ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నుంచి బయటపడేస్తూనే, రైతులకు రూ. 21 వేల కోట్ల రుణమాఫీని విజయవంతంగా పూర్తి చేసిందని గుర్తుచేశారు. గత హయాంలో 'వరి వేస్తే ఉరి' అన్న పరిస్థితులు ఉండేవని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు భరోసా కల్పిస్తూ సన్న వడ్లకు క్వింటాలుకు రూ. 500 బోనస్ ఇస్తున్న ఏకైక ప్రభుత్వంగా నిలిచిందని చెప్పారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా ఎకరానికి రూ. 12 వేల ఆర్థిక సాయంతో పాటు అత్యాధునిక వ్యవసాయ పరికరాలను రైతులకు అందజేస్తున్నామని మంత్రి తెలిపారు. వ్యవసాయ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వ మ్యాచింగ్ గ్రాంట్ కోసం రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా రూ. 1,200 కోట్లు చెల్లించిందని వెల్లడించారు. క్షేత్రస్థాయిలో రైతును రాజు చేసే వరకు తమ ప్రభుత్వం విశ్రమించబోదని, ప్రతి రైతుకు మద్దతు ధరతో పాటు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.

# యూట్యూబ్‌లో చూసి ప్లాన్.. భార్యకు పాలకోవా తినిపించి..




వైఎస్సార్ జిల్లా: ప్రొద్దుటూరులో వివాహిత పద్మజ అనుమానాస్పద మృతి కేసును పోలీసులు ఛేదించారు. కేసు వివరాలను ఏఎస్పీ విభుకృష్ణ మీడియాకు వెల్లడించారు. భర్త కిరణ్‌కుమార్.. పాలకోవలో విషం కలిపి హత్య చేసినట్లు పోలీసులు నిర్ధారించారు. కిరణ్‌కుమార్‌ను అరెస్టు చేసిన పోలీసులు.. మీడియా ఎదుట హాజరుపరిచారు. భర్త కిరణ్.. భార్య హత్యకు యూట్యూబ్‌లో శోధించి ప్లాన్ వేశాడు. హైదరాబాద్ నుంచి ప్రొద్దుటూరుకు కొరియర్ ద్వారా విషం తెప్పించిన భర్త.. పాలకోవాలో విషం కలిపి భార్యకు తినిపించడంతో ఆమె అపస్మారక స్థితిలోకి వెళ్ళింది. భార్య చనిపోయిందో లేదో అనుమానంతో భర్త కిరణ్.. ఆమె ముఖంపై దిండుతో నొక్కినట్లు ఏఎస్పీ వెల్లడించారు. భార్య లావుగా ఉండటం, తనను నిత్యం అనుమానిస్తోందన్న కారణంతోనే కిరణ్ హత్య చేసినట్లు పోలీసులు తేల్చారు.

## శస్త్రచికిత్స తర్వాత తొలిసారి బయటకొచ్చిన పవన్ కల్యాణ్

**మంత్రి నాదెండ్ల మనోహర్, కుటుంబ సభ్యులకు పరామర్శ**

**గత నెలలో అనారోగ్యం కారణంగా రాలేకపోయిన పవన్**



ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, శస్త్రచికిత్స అనంతరం పూర్తిస్థాయిలో కోలుకున్నాక తొలిసారిగా మంగళవారం బయటకు వచ్చారు. ఇటీవల దివంగతులైన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావుకు ఆయన నివాళులర్పించారు. హైదరాబాద్‌లోని నాదెండ్ల నివాసానికి వెళ్లిన పవన్, భాస్కరరావు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. గత నెల 22న నాదెండ్ల భాస్కరరావు కన్నుమూసిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో పవన్ కల్యాణ్ సైనస్ సమస్యకు శస్త్రచికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్నారు. దీంతో ఆయన అంత్యక్రియలకు హాజరుకాలేకపోయారు. అయితే, వార్త తెలిసిన వెంటనే భాస్కరరావు కుమారుడు, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌కు ఫోన్‌లో పరామర్శించారు. తాజాగా ఆరోగ్యం కుదుటపడటంతో వైద్యుల సూచన మేరకు మంగళవారం ఆయన నేరుగా సహచర మంత్రి నాదెండ్ల మనోహర్‌ను, ఆయన కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి ధైర్యం చెప్పారు. చాలా రోజుల తర్వాత పవన్ కల్యాణ్ మళ్లీ సాధారణ స్థితిలో కనిపించడంతో జనసేన కార్యకర్తలు, ఆయన అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రాణాలకు తెగించి సాహసం..

**ఆటో డ్రైవర్‌ను సత్కరించిన సీపీ సజ్జనార్**

**మార్నింగ్ వాక్ చేస్తుండగా మహిళ మెడలో గొలుసు దొంగిలించేందుకు యత్నం**

**దుండగుడిని ఆటోతో ఢీకొట్టిన డ్రైవర్.. పోలీసులకు నిందితుడి అప్పగింత**

**జాహెర్‌ను గుర్తించి సత్కరించిన సీపీ సజ్జనార్**



ప్రాణాలకు తెగించి సాహసం ప్రదర్శించిన ఆటో డ్రైవర్ మహమ్మద్ జాహెర్‌ను హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ ప్రశంసించారు. బేగంబజార్ జిన్సీ చౌరహా ప్రాంతంలో ఓ మహిళ తన కోడలితో కలిసి మార్నింగ్ వాక్ చేస్తుండగా రౌడీషీటర్ మహ్మద్ సోహేల్ ఆమె మెడలోని బంగారు గొలుసు లాక్కెళ్లేందుకు ప్రయత్నించాడు. ఈ క్రమంలో స్కూటీ అదుపు తప్పి దొంగ కిందపడిపోయాడు. బాధితురాలు గట్టిగా కేకలు వేయడంతో అదే సమయంలో అటుగా వెళుతున్న ఆటో డ్రైవర్ మహమ్మద్ జాహెర్ గమనించాడు. వెంటనే తన ఆటోను వెనక్కి తిప్పి రౌడీ షీటర్‌ను తన ఆటోతో ఢీకొట్టాడు. దీంతో నిందితుడు కత్రతో జాహెర్‌పై దాడికి ప్రయత్నించాడు. కానీ జాహెర్ ధైర్యంగా రడీ షీటర్‌ను పట్టుకుని పోలీసులకు అప్పగించాడు. సీసీ కెమెరాల్లో ఈ దృశ్యాలు నమోదయ్యాయి. దీంతో సజ్జనార్ ఆటో డ్రైవర్ జాహెర్‌ను సత్కరించి ప్రశంసాపత్రం అందజేశారు. దీనికి సంబంధించి సజ్జనార్ ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. "నేరం జరుగుతుంటే చూస్తూ ఉండిపోవడం కాదు. ఆ నేరగాడిని పట్టుకోవడమే అసలైన పౌర ధర్మమని నిరూపించారు ఒక సామాన్య ఆటో డ్రైవర్. ఒక మహిళా బాధితురాలి మెడలోని బంగారు గొలుసును రౌడీ షీటర్ లాక్కెళ్లేందుకు ప్రయత్నిస్తే ప్రాణాలకు తెగించి, తన ఆటోనే ఆయుధంగా మలచుకొని సాహసోపేతంగా మహమ్మద్ జాహెర్ రౌడీ షీటర్ ను అడ్డుకున్నారు. కత్రతో దాడి చేస్తోన్న బెదరకుండా ప్రతిఘటించారు" అని కొనియాడారు. ఆటో డ్రైవర్ సాహసం గురించి గోషామహల్ పోలీసులకు బాధితురాలు తెలియజేశారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలన్నీ అక్కడి సీసీటీవీ కెమెరాల్లో రికార్డ్ అయ్యాయి. జాహెర్ రౌడీ షీటర్‌ను పట్టుకోవడంలో కీలకపాత్ర పోషించి, నిస్వార్థంగా అక్కడి నుంచి వెళ్లిపోయాడు. అతని కోసం గోషామహల్ పోలీసులు గాలించారు. సీసీటీవీ ఫుటేజీలో ఆటో నంబర్‌ను సేకరించి, సాంకేతిక పరిజ్ఞానంతో జాహెర్‌ను గుర్తించి, అభినందించారు. ఈ సందర్భంగా సజ్జనార్ మాట్లాడుతూ, ఆటో డ్రైవర్ మహమ్మద్ జాహెర్ చూపిన సాహసం సమాజానికి ఆదర్శమన్నారు. "చూస్తుండగానే నేరాలు జరుగుతున్నా పట్టించుకోని ఈ రోజుల్లో, ప్రాణాలకు తెగించి రౌడీ షీటర్ ను అడ్డుకున్న జాహెర్ సమాజానికి నిజమైన రోల్ మోడల్. ఆయనలో ఒక అద్భుతమైన ప్రజా పోలీస్ ఉన్నారు. ఎలాంటి ప్రతిఫలం కూడా ఆశించలేదు. ఇలాంటి బాధ్యతాయుతమైన పౌరులు ఉన్నప్పుడే నేరస్తులకు భయం పుడుతుంది" అని ప్రశంసించారు. జాహెర్‌కు ప్రశంసా పత్రంతో పాటు నగదు పురస్కారాన్ని అందజేశారు. నేరం జరుగుతున్నప్పుడు భయపడకుండా, మహమ్మద్ జాహెర్ లాగా ధైర్యంతో స్పందించి వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని నగరవాసులకు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కాగా, డబిర్‌పూరకు చెందిన రౌడీ షీటర్‌పై గోషామహల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. అతడిపై వివిధ పోలీస్ స్టేషన్లలో 16 కేసులున్నాయి.

## మోదీ పర్యటన నేపథ్యంలో బీజేపీపై తీవ్ర వ్యాఖ్యలు చేసిన కొండా సురేఖ

- **ఈ నెల 10న తెలంగాణ పర్యటనకు వస్తున్న ప్రధాని మోదీ**
- **రాష్ట్రానికి రావాల్సిన నిధుల గురించి ఇక్కడి కేంద్ర మంత్రులు మాట్లాడటం లేదని విమర్శ**
- **గోదావరి పుష్కరాల కోసం రాష్ట్రానికి కేంద్రం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని మండిపాటు**

ప్రధాని నరేంద్ర మోదీ ఈ నెల 10న తెలంగాణ పర్యటనకు వస్తున్న సంగతి తెలిసిందే. మోదీ హైదరాబాద్ సభ కోసం బీజేపీ శ్రేణులు భారీ ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. మోదీ పర్యటన నేపథ్యంలో, మంత్రి కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీ నేతలు కేవలం మీటింగ్‌లు పెట్టడం, 'జై శ్రీరామ్' అనడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. అలా అనడం వల్ల పైనుంచి నిధులు పడుతున్నాయా లేదా పథకాలు వస్తున్నాయా అని ఆమె ప్రశ్నించారు. ప్రధానిని పిలిపించి హిందీలో నాలుగు మాటలు చెప్పించి పంపడం తప్ప, రాష్ట్రానికి రావాల్సిన నిధుల గురించి ఇక్కడి కేంద్ర మంత్రులు కానీ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కానీ మాట్లాడటం లేదని ఆమె ధ్వజమెత్తారు. ముఖ్యంగా గోదావరి పుష్కరాల కోసం ఆంధ్రప్రదేశ్‌కు కోట్లాది రూపాయలు విడుదల చేసిన కేంద్రం, తెలంగాణకు మాత్రం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని ఆమె ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున సీఎం రేవంత్ రెడ్డి గారు రూ. 4,200 కోట్లు కేటాయించారని చెప్పారు. తెలంగాణపై బీజేపీకి ఏ



మాత్రం ప్రేమ లేదని మండిపడ్డారు. అదేవిధంగా, బీఆర్ఎస్ పార్టీపై కూడా మంత్రి కొండా సురేఖ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. బీఆర్ఎస్ కళ్లు ఉండి చూడలేని, చెవులు ఉండి వినలేని పార్టీ అని మండిపడ్డారు. గత పదేళ్లలో రైతులను పట్టించుకోని వారు, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను చూసి ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం తెచ్చిన రైతు వ్యతిరేక నల్ల చట్టాలకు బీఆర్ఎస్ మద్దతు పలికిందని విమర్శించారు.

## 'సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు వారికి చెంపపెట్టు లాంటిది'



తాడేపల్లి : మార్గదర్శి బాధితులకు న్యాయం జరగాల్సిందేనని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఈనాడు కిరణ్‌కు చెంపపెట్టులాంట దన్నారు వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి జూపూడి ప్రభాకర్. మార్గదర్శి బాదితులకు న్యాయం జరగాలని సుప్రీం ఇచ్చిన తీర్పు అద్భుతమైనదన్నారు. రామోజీరావు చనిపోయినందున కేసు కొట్టేయాలంటూ కిరణ్ కోర్టును అడగటం సిగ్గుచేటన్నారు. 'రూ.600 కోట్లు ప్రజల నుండి అక్రమంగా డిపాజిట్లు తీసుకున్నారు. ఆ డబ్బంతా ఇతర సంస్థల్లో పెట్టుబడులు పెట్టారు. ఈనాడు పత్రికను అడ్డం పెట్టుకుని ఎన్టీఆర్ లాంటి వాడినే మానసికంగా చంపేశారు. మద్యపాన నిషేధాన్ని తనకు అవసరమైనట్టుగా వాడుకున్నారు. పత్రికను అడ్డం పెట్టుకుని ప్రభుత్వాలనే బెదిరించారు. మార్గదర్శి ద్వారా అక్రమంగా వసూలు చేసిన డబ్బుతో ఇష్టానుసారం చేశారు. తనకు నచ్చని నేతల వ్యక్తిత్వహననానికి పాల్పడ్డారు. అలాంటి కిరణ్‌కు సుప్రీంకోర్టు తీర్పు చెంపపెట్టు లాంటిది. నాటి వైఎస్ జగన్ ప్రభుత్వం, ఉండవల్లి అరుణ్‌కుమార్ వాదనలకు బలం చేకూరింది. ఆర్బీఐతో సహా రెండు తెలుగు రాష్ట్రాల వివరణ కోరటం అభినందనీయం. మార్గదర్శి బాధితులకు వైఎస్సార్‌సీపీ అండగా ఉంటుంది' అని పేర్కొన్నారు.

# అమరావతి గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాం: పెమ్మసాని

**సీఆర్డీఏ కార్యాలయంలో త్రీమెన్ కమిటీ సమావేశం**

**సమావేశంలో పాల్గొన్న పెమ్మసాని, నారాయణ, సీఆర్డీఏ కొత్త కమిషనర్**

**అమరావతి గ్రామాల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించామన్న పెమ్మసాని**



రాజధాని అమరావతి ప్రాంతంలోని రైతుల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా సీఆర్డీఏ కార్యాలయంలో త్రీమెన్ కమిటీ కీలక సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ... అసెంబ్లీ సమావేశాలు, ఇతర అనివార్య కారణాల వల్ల ఈ భేటీ కొంత ఆలస్యమైందని తెలిపారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన సీఆర్డీఏ కమిషనర్ విజయరామరాజుతో కలిసి రాజధాని గ్రామాల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించామని వెల్లడించారు. ముఖ్యంగా ఎన్ఎస్పీ ప్రభావిత బాధితుల ఇళ్ల సమస్యలు, ఎఫ్ఎస్ఐ అంశాలు, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు మంత్రి నారాయణతో పాటు కమిషనర్లు కూడా క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలని నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు. మరోవైపు మంత్రి నారాయణ మాట్లాడుతూ... రాజధానిలో రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు మరియు పార్కుల అభివృద్ధిపై అధికారులతో సమీక్షించామని చెప్పారు. పాలసీ ప్రకారమే పనులు జరుగుతాయని, ఎవరికీ ప్రత్యేక మినహాయింపులు ఉండవని ఆయన స్పష్టం చేశారు. వివాదాస్పద ఆర్-5 జోన్‌ను ఇప్పటికే వెనక్కి తీసుకున్నామని, హైటెన్షన్ విద్యుత్ లైన్ల రీ-రూటింగ్ పనులు వేగంగా సాగుతున్నాయని తెలిపారు. రెండో దశ ల్యాండ్ పూలింగ్‌కు రైతులు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని, ఈ నెలాఖరు నాటికి దాదాపు 60 శాతం భూ సమీకరణ పూర్తయ్యే అవకాశం ఉందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. రైతులకు కౌలు పెంపు వంటి కీలక అంశాలపై కూడా ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకునే దిశగా చర్చలు జరిగాయని ఆయన వెల్లడించారు.

## మమత, స్టాలిన్ ఓటమిపై ఒవైసీ కీలక వ్యాఖ్యలు

**ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ ద్వారా భారీగా ముస్లిం ఓట్లు తొలగించారన్న ఒవైసీ**

**బెంగాల్‌లో 31 లక్షల ఓట్లు గల్లంతయ్యాయన్న ఎంఐఎం అధినేత**

**ఓట్ల తొలగింపు వల్లే ప్రతిపక్షాలు ఓటమిపాలయ్యాయని వ్యాఖ్య**

పశ్చిమ బెంగాల్, తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ ద్వారా భారీ స్థాయిలో ఓట్ల తొలగింపు జరగడం వల్లే ప్రతిపక్షాలు ఓటమి పాలయ్యాయని ఆయన విశ్లేషించారు. ముఖ్యంగా పశ్చిమ బెంగాల్‌లో సుమారు 31 లక్షల మంది ముస్లిం ఓటర్ల పేర్లు జాబితా నుంచి గల్లంతయ్యాయని, ఇది మమతా బెనర్జీపై తీవ్ర ప్రభావం చూపిందని ఆరోపించారు. మమతా బెనర్జీ ప్రాతినిధ్యం వహించిన భవానీపూర్ నియోజకవర్గంలో కూడా ఇదే తరహాలో ఓట్లు తొలగించారని ఆయన పేర్కొన్నారు. తమిళనాడులో కూడా ఇదే వ్యూహం అమలు జరిగిందని ఒవైసీ అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి స్టాలిన్ తన సొంత నియోజకవర్గమైన కొళత్తూరులో ఓడిపోవడానికి ఓటర్ల గల్లంతు కూడా ఒక కారణమని ఆయన విశ్లేషించారు. కేవలం కొన్ని వర్గాలను లక్ష్యంగా చేసుకుని ఓటు హక్కును కాలరాయడం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు అని ఆయన మండిపడ్డారు. ఈ 'ఎస్ఐఆర్' ప్రక్రియపై ప్రతిపక్షాలు సరైన సమయంలో స్పందించకపోవడం వల్లే ఎన్నికల ఫలితాలు తారుమారయ్యాయని, బీజేపీ విజయం వెనుక ఇటువంటి సాంకేతిక వ్యూహాలు ఉన్నాయని ఒవైసీ ఈ సందర్భంగా విమర్శించారు.

# వేరుశనగలు తింటే నిజంగా కొలెస్ట్రాల్ తగ్గుతుందా?..



చాలా మంది వేరుశెనగలు తింటే కొలెస్ట్రాల్ పెరుగుతుందని అనుకుంటారు. కానీ ఇది పూర్తిగా నిజం కాదు. వేరుశెనగలలో మన శరీరానికి ఉపయోగపడే ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. ప్రతి ఒక్కరి ఇంట్లో ఉండే పదార్థాల్లో పల్లీలు ఒకటి. పల్లీలను చట్నీలు, పొడులు, స్వీట్లు ఇలా అనేక వంటకాల్లో వాడుతారు. అయితే చాలా మంది వేరుశెనగలు తింటే కొలెస్ట్రాల్ పెరుగుతుందని అనుకుంటారు. కానీ ఇది పూర్తిగా నిజం కాదు. వేరుశెనగలలో మన శరీరానికి ఉపయోగపడే ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. ముఖ్యంగా మోనోఅన్‌శాచురేటెడ్ ఫ్యాట్స్ ఉండటం వల్ల ఇవి గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ప్రతి ఒక్కరి ఇంట్లో ఉండే పదార్థాల్లో పల్లీలు ఒకటి. పల్లీలను చట్నీలు, పొడులు, స్వీట్లు ఇలా అనేక వంటకాల్లో వాడుతారు. అయితే చాలా మంది వేరుశెనగలు తింటే కొలెస్ట్రాల్ పెరుగుతుందని అనుకుంటారు. కానీ ఇది పూర్తిగా నిజం కాదు. వేరుశెనగలలో మన శరీరానికి ఉపయోగపడే ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. ముఖ్యంగా మోనోఅన్‌శాచురేటెడ్ (వీఖఫీూ), పాలీఅన్‌శాచురేటెడ్ (ూఖఫీూ) ఫ్యాట్స్ ఉండటం వల్ల ఇవి గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఈ మంచి కొవ్వులు రక్తంలో చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్ (ఎణూ) ను పెంచడంలో సహాయపడతాయి. అంతేకాకుండా వేరుశెనగలలో ప్లాంట్ స్టెరాల్స్ అనే పదార్థాలు ఉంటాయి. ఇవి మనం తీసుకునే కొలెస్ట్రాల్‌ను శరీరం గ్రహించకుండా అడ్డుకుంటాయి. దీనివల్ల రక్తనాళాలు మూసుకుపోవడం, గుండె జబ్బులు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. ఈ మంచి కొవ్వులు రక్తంలో చెడు కొలెస్ట్రాల్ (ూణూ) ను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్ (ఎణూ) ను పెంచడంలో సహాయపడతాయి. అంతేకాకుండా వేరుశెనగలలో ప్లాంట్ స్టెరాల్స్ అనే పదార్థాలు ఉంటాయి. ఇవి మనం తీసుకునే కొలెస్ట్రాల్‌ను శరీరం గ్రహించకుండా అడ్డుకుంటాయి. దీనివల్ల రక్తనాళాలు మూసుకుపోవడం, గుండె జబ్బులు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. వేరుశెనగలలో రెస్వెరాట్రాల్ అనే యాంటీఆక్సిడెంట్ కూడా ఉంటుంది. ఇది రక్తనాళాలను ఆరోగ్యంగా ఉంచి, రక్తం సజావుగా ప్రవహించేలా చేస్తుంది. అలాగే ఒలిక్ ఆమ్లం ఉండటం వల్ల ఇది ఆలివ్ ఆయిల్‌లా గుండెకు మేలు చేస్తుంది. ఇంకా ఆర్జినైన్ అనే అమైనో ఆమ్లం రక్తనాళాలను విస్తరింపజేసి రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. వేరుశెనగలలో రెస్వెరాట్రాల్ అనే యాంటీఆక్సిడెంట్ కూడా ఉంటుంది. ఇది రక్తనాళాలను ఆరోగ్యంగా ఉంచి, రక్తం సజావుగా ప్రవహించేలా చేస్తుంది. అలాగే ఒలిక్ ఆమ్లం ఉండటం వల్ల ఇది ఆలివ్ ఆయిల్‌లా గుండెకు మేలు చేస్తుంది. ఇంకా ఆర్జినైన్ అనే అమైనో ఆమ్లం రక్తనాళాలను విస్తరింపజేసి రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. పోషకాల పరంగా చూస్తే, వేరుశెనగలలో మెగ్నీషియం, పొటాషియం, రాగి వంటి ఖనిజాలు ఎక్కువగా ఉంటాయి. ఇవి రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. అలాగే విటమిన్ జు, మాంగనీస్ వంటి యాంటీఆక్సిడెంట్లు శరీర కణాలను రక్షిస్తాయి. వేరుశెనగల ఎర్రటి పైపొరలో కూడా శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. అందుకే వీటిని పొట్టు తీసేయకుండా తినడం మంచిది. పోషకాల పరంగా చూస్తే, వేరుశెనగలలో మెగ్నీషియం, పొటాషియం, రాగి వంటి ఖనిజాలు ఎక్కువగా ఉంటాయి. ఇవి రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. అలాగే విటమిన్ జు, మాంగనీస్ వంటి యాంటీఆక్సిడెంట్లు శరీర కణాలను రక్షిస్తాయి. వేరుశెనగల ఎర్రటి పైపొరలో కూడా శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి.

## చల్లని కాదు.. ఈ కుండ లస్సీకి ఫుల్ డిమాండ్



రోజు రోజుకు ఎండల తీవ్రత పెరుగుతోంది. అయితే పెరుగుతున్న ఉష్ణతాపంతో ఉపశమనం కోసం ప్రజలు చల్లని ఎా నీ య ా ల న ు ఆ శ్ర యి ు న్తు న్నా ర ు. మండుతున్న ఎండల్లో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ప్రత్యేకంగా కొన్ని పానీయాల దుకాణాలు కూడా వెలిశాయి. రకరకాల కూల్ డ్రిక్స్ తోపాటు చెరుకు, ఇతర పండ్ల రసాల దుకాణాలు ఉండనే ఉన్నాయి. అయితే ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఈసారి కొత్తగా వెలసిన కుండ లస్సీ వైపు ప్రజలు మొగ్గుచూపుతున్నారు. దాహార్తిని తీర్చడంతోపాటు ఒంటికి చల్లదనాన్ని, శక్తిని ఇస్తున్న ఈ కుండ లస్సీ విశేషాలేమిటో ఇపుడు తెలుసుకుందాం. మార్చి నెల ఆరంభం నుండి ఆదిలాబాద్ జిల్లాలో ఎండలు మండిపోతున్నాయి.

మండే ఎండలకు..


చెమటలు పట్టిస్తున్నాయి. గరిష్ట ఉష్ణోగ్రత ఇప్పుడే 39 డిగ్రీల సెల్సియస్ కు చేరుకుంది. మార్చి నెలలోనే మంటలు రేపుతున్న ఎండ వేడిమితో జిల్లా ప్రజలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. ఇదివరకు ఉదయం పది కంటే ముందు ఇంటి నుండి కాలు బయట పెట్టేందుకు జంకిన ప్రజలు ప్రస్తుతం పది తర్వాత బయటకు వెళ్ళేందుకు ఆలోచిస్తున్నారు. ఈ పరిస్థితులలో వివిధ అవసరాల కోసం బయటకు వెళుతున్న ప్రజలు తమ దాహార్తిని తీర్చుకునేందుకు కూల్ డ్రింక్ దుకాణాలను ఆశ్రయిస్తున్నరు. కొబ్బరి బొండాలు, చెరుకు రసం తదితర దుకాణాలు పట్టణంలో బాగానే వెలిశాయి. అయితే ఈసారి ప్రజలు కొత్తగా ఏర్పాటు చేసిన కుండ లస్సీ వైపు మొగ్గుచూపుతున్నారు.

## పచ్చిమిరపకాయలు నెల రోజులైనా పాడవకుండా ఉండాలా?



మార్కెట్ నుండి తెచ్చిన రెండు రోజులకే పచ్చిమిరపకాయలు మెత్తబడి కుళ్ళిపోతున్నాయా? మనం ఒకేసారి ఎక్కువ మిరపకాయలు కొన్నా, సరిగ్గా నిల్వ చేయక సగం పారేయాల్సి వస్తుంది. డబ్బు, శ్రమ వృథా కాకుండా మిరపకాయలను నెల రోజుల పాటు తాజాగా ఉంచే అద్భుతమైన చిట్కాలు ఇప్పుడు తెలుసుకుందాం... భారతీయ వంటకాల్లో మిరపకాయలు అత్యంత ముఖ్యమైన భాగం. మనలో చాలామంది కారంగా ఉండే ఆహారం తినడం ఇష్టపడతారు. భోజనంతో పాటు మిరపకాయలు ఉండాలని కోరుకునే వారు కూడా ఎక్కువే. పచ్చిమిరపకాయలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అటువంటప్పుడు మిరపకాయలను సరిగ్గా ఎలా నిల్వ చేయాలో తెలుసుకోవడం చాలా అవసరం.సాధారణంగా మనం ఒకేసారి ఎక్కువ మిరపకాయలను కొనుగోలు చేస్తాం. అయితే అవన్నీ ఉపయోగించేలోపే కొన్ని పాడైపోయి వృథా అవుతుంటాయి. అందుకే మిరపకాయలను నిల్వ చేసే సరైన పద్ధతులు పాటించాలి. కొన్ని సులభమైన చిట్కాలు అనుసరించడం ద్వారా పచ్చిమిరపకాయలను ఎక్కువ రోజులు తాజాగా ఉంచుకోవచ్చు. నిల్వ చేసే పద్ధతులు: మొదటగా, పచ్చిమిరపకాయలు కొనేటప్పుడు అవి పూర్తిగా తాజాగా ఉన్నాయో లేదో చూసుకోవాలి. నిల్వ చేసేముందు మిరపకాయలు పొడిగా ఉండాలి. తడిగా ఉన్న మిరపకాయలు చాలా త్వరగా పాడైపోతాయి. సాధారణంగా మిరపకాయలు కాడ దగ్గర నుంచే కుళ్ళడం మొదలవుతుంది. కాబట్టి మిరపకాయలను ఇంటికి తెచ్చిన వెంటనే వాటి కాడలను తీసివేయండి. ఇలా చేస్తే అవి కుళ్ళిపోయే అవకాశాలు సుమారు 80% వరకు తగ్గుతాయి.

## గ్యాస్ టాబ్లెట్స్ ఎక్కువగా వాడుతున్నారా..?




మారుతున్న ఆహారపు అలవాట్లు, వేగవంతమైన జీవనశైలి.. ఇవి కలిసి మన ఆరోగ్యంపై నెమ్మదిగా ప్రభావం చూపుతున్నాయి. ముఖ్యంగా యువతలోనూ పెరుగుతున్న సమస్యలలో గ్యాస్ట్రిక్ ఒకటి. చిన్న అసౌకర్యంగా మొదలయ్యే ఈ సమస్య, నిర్లక్ష్యం చేస్తే పెద్ద అనారోగ్యాలకు దారి తీసే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. 20 ఏళ్లు దాటిన వారిలో ఈ సమస్య అధికంగా కనిపించడం ఆందోళన కలిగిస్తోంది. గ్యాస్ట్రిక్ అనేది కడుపులో ఆమ్లాల ఉత్పత్తి అధికమవడం వల్ల ఏర్పడే సమస్య. దీనివల్ల కడుపులోని లోపలి పొర దెబ్బతిని మంట, నొప్పి వంటి లక్షణాలు కనిపిస్తాయి. కడుపునొప్పి, ఆజీర్ణం, ఉబ్బరం, తరచూ త్రేన్పులు, వికార భావం ఇవన్నీ గ్యాస్ట్రిక్ సమస్యకు సంకేతాలుగా పరిగణించాలి. మన రోజువారీ అలవాట్లు కూడా ఈ సమస్యకు ప్రధాన కారణాలుగా మారుతున్నాయి. ఆహారం తినేటప్పుడు లేదా నీరు తాగేటప్పుడు తెలియకుండానే గాలి మింగడం, వేగంగా తినడం, మాట్లాడుకుంటూ భోజనం చేయడం, చూయింగ్ గమ్ నమలడం, స్ట్రాతో పానీయాలు తాగడం, పొగతాగడం వంటి అలవాట్లు కడుపులో గ్యాస్‌ను పెంచుతాయి. అలాగే పూర్తిగా జీర్ణం కాని ఆహారం పెద్ద ప్రేగులోకి వెళ్లి బ్యాక్టీరియా ద్వారా విచ్ఛిన్నమవడం వల్ల హైడ్రోజన్, కార్బన్ డయాక్సైడ్, మిథేన్ వాయువులు ఉత్పత్తి అవుతాయి.

## వైట్ లేదా సెమీ రెడ్ క్యాబేజ్.. ఆరోగ్యానికి ఏది మంచిది..

సెమీ రెడ్ క్యాబేజీ లో కాల్షియం ఆంథోసైనిన్స్ విటమిన్ జ ఖ ఎక్కువగా ఉండి వైట్ క్యాబేజీ కంటే ఆరోగ్యానికి మేలు ధర రైతు బజార్లో తక్కువగా ఉంటుంది. నేటి ఉరుకుల పరుగుల జీవితంలో మనం తీసుకునే ఆహారం ఎంత రుచిగా ఉందనే దానికంటే, అందులో ఎన్ని పోషకాలు ఉన్నాయి అనేది చాలా ముఖ్యం. కూరగాయల వినియోగంలో వైవిధ్యం పెరిగిన నేపథ్యంలో, మార్కెట్లో మనకు సాధారణంగా కనిపించే తెల్లటి క్యాబేజీతో పాటు, ఇప్పుడు 'సెమీ రెడ్ క్యాబేజీ' (గోధుమ లేదా ఎరుపు రంగులో ఉండే రకం) విరివిగా లభిస్తోంది. అయితే ఈ రెండింటిలో ఏది ఆరోగ్యానికి మంచిది? దేనిలో పోషకాలు ఎక్కువగా ఉంటాయి? ధరల వ్యత్యాసం ఎలా ఉంది? అనే అంశాలపై సమగ్ర విశ్లేషణ ఇక్కడ ఉంది. వైట్ క్యాబేజీ వర్సెస్ సెమీ రెడ్ క్యాబేజీ: సాధారణంగా అన్ని రకాల క్యాబేజీలలో కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం వంటి ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. కానీ, తెల్ల క్యాబేజీతో పోలిస్తే సెమీ రెడ్ క్యాబేజీలో పోషక విలువలు కాస్త ఎక్కువగా ఉంటాయని నిపుణులు, రైతులు చెబుతున్నారు.



## కిడ్నీ సమస్యలు ఉన్నవారు పుచ్చకాయ తింటే ఏమవుతుందో తెలుసా..



వేసవి కాలం రాగానే మనం ఎక్కువగా తినే పండ్లలో పుచ్చకాయ ఒకటి. ఎండలు మండుతున్నప్పుడు శరీరానికి చల్లదనం అందించే ఈ పండు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. తక్కువ ధరలో సులభంగా లభించే ఈ పుచ్చకాయ పండు రుచికరమైనదే కాకుండా పోషకాల నిధిగా నిలుస్తుంది. ముఖ్యంగా ఇందులో సుమారు 92 శాతం నీరు ఉండటంతో, వేసవిలో డీహైడ్రేషన్ సమస్యను దూరం చేయడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది. వేసవి కాలం రాగానే మనం ఎక్కువగా తినే పండ్లలో పుచ్చకాయ ఒకటి. ఎండలు మండుతున్నప్పుడు శరీరానికి చల్లదనం అందించే ఈ పండు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. తక్కువ ధరలో సులభంగా లభించే ఈ పుచ్చకాయ పండు రుచికరమైనదే కాకుండా పోషకాల నిధిగా నిలుస్తుంది. ముఖ్యంగా ఇందులో సుమారు 92 శాతం నీరు ఉండటంతో, వేసవిలో డీహైడ్రేషన్ సమస్యను దూరం చేయడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది. డాక్టర్ అన్నుమణి దాస్ న్యూస్ 18 అస్సామీతో మాట్లాడుతూ ఎండాకాలంలో ఎక్కువగా చెమట పడటం వల్ల శరీరం నీరసం, అలసటకు గురవుతుంది. అలాంటి సమయంలో పుచ్చకాయ తినడం వల్ల శరీరానికి తక్షణ శక్తి లభించడమే కాకుండా, నీటి లోపం తీరుతుందని అన్నారు. ఇది శరీరాన్ని ఎప్పుడూ తాజాగా, హైడ్రేటెడ్‌గా ఉంచుతుంది. అంతేకాకుండా, పుచ్చకాయలో విటమిన్ ూ, విటమిన్ జ, పొటాషియం, లైకోపిన్ వంటి ముఖ్యమైన పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యాన్ని కాపాడటంలో, రక్తపోటును నియంత్రించడంలో, చర్మాన్ని కాంతివంతంగా మార్చడంలో సహాయపడతాయి. డాక్టర్ అన్నుమణి దాస్ న్యూస్ 18 అస్సామీతో మాట్లాడుతూ ఎండాకాలంలో ఎక్కువగా చెమట పడటం వల్ల శరీరం నీరసం, అలసటకు గురవుతుంది. అలాంటి సమయంలో పుచ్చకాయ తినడం వల్ల శరీరానికి తక్షణ శక్తి లభించడమే కాకుండా, నీటి లోపం తీరుతుందని అన్నారు. ఇది శరీరాన్ని ఎప్పుడూ తాజాగా, హైడ్రేటెడ్‌గా ఉంచుతుంది. అంతేకాకుండా, పుచ్చకాయలో విటమిన్ ూ, విటమిన్ జ, పొటాషియం, లైకోపిన్ వంటి ముఖ్యమైన పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యాన్ని కాపాడటంలో, రక్తపోటును నియంత్రించడంలో, చర్మాన్ని కాంతివంతంగా మార్చడంలో సహాయపడతాయి. పుచ్చకాయలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు శరీర కణాలను రక్షించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ముఖ్యంగా లైకోపిన్ అనే పదార్థం శరీరంలో ఉన్న హానికరమైన ఫ్రీ రాడికల్స్‌ను తగ్గించి, క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తుంది. అలాగే ఇందులో ఉండే సిట్రులిన్, ఆర్జినిన్ వంటి అమినో ఆమ్లాలు రక్త ప్రసరణను మెరుగుపరచి, రక్తపోటును తగ్గించడంలో సహాయపడతాయి. పుచ్చకాయలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు శరీర కణాలను రక్షించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ముఖ్యంగా లైకోపిన్ అనే పదార్థం శరీరంలో ఉన్న హానికరమైన ఫ్రీ రాడికల్స్‌ను తగ్గించి, క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తుంది. అలాగే ఇందులో ఉండే సిట్రులిన్, ఆర్జినిన్ వంటి అమినో ఆమ్లాలు రక్త ప్రసరణను మెరుగుపరచి, రక్తపోటును తగ్గించడంలో సహాయపడతాయి.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.